# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM


తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | ఆదివారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 252 | జులై 14, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


# ఐటీ పేయర్స్‌కు నో రుణమాఫీ



- రైతుల రుణాలు మాఫీ చేయాలని సంకల్పించిన తెలంగాణ ప్రభుత్వం..
- లబ్ధిదారుల ఎంపికపై ముమ్మరంగా కసరత్తు
- రైతు రుణమాఫీమార్గదర్శకాలపై అధికారుల కసరత్తు
- ఆదాయపన్ను చెల్లింపుదారులను రాజకీయ నేతలను, ప్రభుత్వ ఉద్యోగులను మినహాయించే అవకాశాలు
- రైతు రుణమాఫీకి అర్హత పొందే లబ్ధిదారుల లెక్కలు తేల్చే పనిలో నిమగ్నమైన వ్యవసాయశాఖ అధికారులు

హైదరాబాద్

ఆగస్టు 15లోగా ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుల రుణాలు మాఫీ చేయాలని సంకల్పించిన తెలంగాణ ప్రభుత్వం.. అందుకు తగ్గట్లుగా లబ్ధిదారుల ఎంపికపై ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. పేద రైతులెవ్వరూ నష్టపోకూడదంటూనే... అనర్హులకు సైతం ఒక్కపైసా ముట్టచెప్పకూడదని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను గట్టిగానే హెచ్చరించారు. దీంతో రైతు రుణమాఫీమార్గదర్శకాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆదాయపన్ను చెల్లింపుదారులను రాజకీయ నేతలను, ప్రభుత్వ ఉద్యోగులను మినహాయించే అవకాశాలు ఉన్నాయి. అయితే ఐటీ రిటర్న్ దాఖలు చేసే రైతులు, చిరు ఉద్యోగులను మాత్రం ఇందులో నుంచి మినహాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైతు రుణమాఫీకి అర్హత పొందే లబ్ధిదారుల లెక్కలు తేల్చే పనిలో నిమగ్నమైన వ్యవసాయశాఖ అధికారులు... పకడ్బందీగా మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు.

## టీబీజేపీ కొత్త బాస్ ఎవరు

- నెలఖరుకే కొత్త సారథికి పగ్గాలు అప్పగించే ఛాన్స్
- అందరికంటే ముందు రేసులో ఈటల రాజేందర్ ఉన్నా..
- రఘునందన్, ధర్మపురి అర్వింద్ నుంచి గట్టి పోటీయే ఉంది
- ముగ్గురిలో ఒకరికి ఛాన్స్ దక్కుతుందని ప్రచారం



హైదరాబాద్

ఈ నెలఖరుకే కొత్త సారథికి పగ్గాలు అప్పగించే ఛాన్స్ కనిపిస్తోంది. అందరికంటే ముందు రేసులో ఈటల రాజేందర్ ఉన్నా.. ఆయనకు రఘునందన్, ధర్మపురి అర్వింద్ నుంచి గట్టి పోటీయే ఉంది. ఈ ముగ్గురిలో ఒకరికి ఛాన్స్ దక్కుతుందని ప్రచారం జరుగుతున్న టైమ్‌లో.. ఎవరికివారు తమ బలాబలాలను హైకమాండ్ ముందు ఉంచుతున్నారు. ఇప్పటికే తెలంగాణలో బీజేపీ తన ఉనికిని క్రమంగా విస్తరిస్తూ వచ్చింది. ఎన్నికలు ఏవైనా కమల




## సీఎం కేజ్రీవాల్ తాత్కాలిక బెయిల్ మంజూరు

- 5 షరతులు విధించిన కోర్టు
- సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎట్టకేలకు ఉపశమనం
- షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్ట్ మంజూరు
- సీఎం కార్యాలయాన్ని సందర్శించడానికి వీల్లేదు
- గవర్నర్ అనుమతి లేకుండా అధికారిక ఫైళ్లపై సంతకం చేయడానికి వీల్లేదని కోర్ట్ స్పష్టం

## టార్గెట్ ఎందుకు మిస్సైంది

- పార్లమెంట్ ఎన్నికలల్లో 14 సీట్లకు టార్గెట్ పెట్టుకున్న కాంగ్రెస్
- అందుకు తగ్గట్లు పోస్టుమార్డం కోసం కురియన్ కమిటీని నియమించిన అధిష్టానం
- గతంతో పోలిస్తే ఇప్పుడు విపక్ష పార్టీలు సైతం బలాన్ని పెంచుకున్నాయి..
- ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఫలితాలపై పోస్టుమార్టం
- లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఆశించిన మేర ఫలితాలు సాధించకపోవడానికి కారణాలపై ఆరా
- రియన్ కమిటీ ముందు తమ ఓటమికి కారణాలు చెప్పుకునేందుకు అభ్యర్థులు పోటీ
- క్షేత్ర స్థాయిలో పర్యటనలు జరిపి నివేదికను హైకమాండ్‌ను సమర్పించనున్న కురియన్ కమిటీ



హైదరాబాద్

లోక్ సభ ఎన్నికలు ముగిశాయి.. ఎన్డీఏ అధికారాన్ని చేపట్టింది.. గతంతో పోలిస్తే ఇప్పుడు విపక్ష పార్టీలు సైతం బలాన్ని పెంచుకున్నాయి.. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఫలితాలపై పోస్టుమార్టం మొదలుపెట్టింది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఆశించిన మేర ఫలితాలు సాధించకపోవడానికి కారణాలపై ఆరా తీసేందుకు ఎఐసిసి నియమించిన జేపీ కురియన్ నేతృత్వంలోని నిజ నిర్ధారణ త్రిసభ్య కమిటీ హైదరాబాద్ చేరుకుంది. కమిటీ సభ్యులకు పీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ స్వాగతం పలికారు. కురియన్‌తో పాటు రకీబుల్ హుస్సేన్, పర్గత్‌సింగ్‌లు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఇవాళ్టి నుంచి మూడు రోజుల పాటు గాంధీభవన్‌లో పార్టీ సీనియర్ నేతలతో వరుసగా భేటీ అవుతారు. రియన్ కమిటీ ముందు తమ ఓటమికి కారణాలు చెప్పుకునేందుకు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ప్రధానంగా సొంత .



## జూన్ 25ను 'రాజ్యాంగ హత్యా దినం'గా ప్రకటించిన కేంద్రం

- ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్రమంత్రి అమిత్ షా
- ఎమర్జెన్సీని విధించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారన్న కేంద్రమంత్రి
- ప్రజాస్వామ్యం గొంతును, మీడియా గొంతును నొక్కేశారన్న అమిత్ షా

## గులాబీ నేతల్లో మౌనం?

- ఫిరాయింపులతో భారత రాష్ట్ర సమితికి భయం
- ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు చేజారిపోతున్నారు.
- ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ గూటికి చేరిపోయారు
- త్వరలో లెజిస్లేటివ్ పార్టీని విలీనం చేసుకుంటామంటూ కాంగ్రెస్ సవాల్

హైదరాబాద్

పదేళ్ల అధికారం తర్వాత ప్రతిపక్షంలో కూర్చున్న భారత రాష్ట్ర సమితికి ఫిరాయింపుల భయం పట్టుకుంది. ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు చేజారిపోతున్నారు. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. త్వరలో లెజిస్లేటివ్ పార్టీని విలీనం చేసుకుంటామంటూ కాంగ్రెస్ సవాల్ చేస్తోంది. ఇంకోవైపు పార్టీ అధినేత కేసీఆర్ చుట్టూ కేసుల ఉచ్చు బిగిసుకుంటోంది. మరోవైపు ఎమ్మెల్సీ కవిత ఇంకా బెయిల్ రాక జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్న రెండు పార్టీలకు బీఆర్ఎస్ ప్రత్యర్థిగా ఉంది. దీంతో ఈ రానున్న రోజులు మరింత పార్టీకి గడ్డుకాలంగా కనిపిస్తుందని పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి. ఇన్ని పరిణామాల మధ్య పార్టీ కీలక నేతలు కేటీ రామారావు, హరీష్ రావు వారం రోజుల పాటు ఢిల్లీలోనే మకాం వేశారు. కవిత మెయిల్ కోసం



## అరుదైన కేసుల్లో మాత్రమే బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వాలి

- ఎటువంటి కారణం లేకుండా మెకానికల్‌గా స్టే ఆదేశాలు ఉండరాదు
- అత్యంత అరుదైన కేసుల్లో మాత్రమే బెయిల్ రిలీఫ్‌ను అడ్డుకోవాలి
- చాలా క్యాజువల్‌గా బెయిల్‌పై స్టే ఇచ్చి, నిందితుడి స్వేచ్ఛను అడ్డుకోరాదు
- ఉగ్రవాదం లాంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని స్టేతో అడ్డుకోవచ్చు

# డీజీపీ ని కలిసిన అంబాల మహేష్ గౌడ్

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 13 : తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన జితేందర్‌ను బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్ గౌడ్ శనివారం డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణా రాష్ట్ర నూతన డీజీపీ గా భాధ్యతలు స్వీకరించిన జితేందర్ తనదైన శైలిలో శాంతి భద్రతలను నెలకొల్పాలని మహేష్ గౌడ్ ఆకాంక్షించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలకపాత్ర



పోషిస్తుందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

# రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ను కలిసిన మంజె మల్లేశం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 13 : నూతనంగా రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంక అలా ను శనివారం హైదరాబాద్ లోని ఆవె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు టి పీసీసీ ఫిషర్ మెన్ కమిటీ జనరల్ సెక్రటరీ మంజె మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందించారు. మత్స్యకారుల సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు మల్లేశం తెలిపారు. చేప పిల్లల పంపిణీకి టెండర్లు వేయాలని కమిషనర్ కు చెప్పమని అయన సూచించారు. పలు అంశాల పట్ల సానుకూలంగా స్పందించిన కమీషనర్ ప్రియాంక ఆలా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ఎటువంటి సమస్యలు ఉన్నప్పటికీ నేరుగా వారి దృష్టికి తీసుకురావచ్చునని ఆమె తెలిపినట్లు మల్లేశం చెప్పారు.

# ముదిరాజులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 13: కొరివి నర్సింలు, ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామారెడ్డి దోమకొండ. ముదిరాజులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నర్సింలు డిమాండ్ చేశారు. దోమకొండ లో ఆయన శనివారం ముదిరాజులకు ప్రభుత్వం ఇచ్చిన అభయ హస్తం హామీలు అమలు పరచాలని డిమాండ్ పై గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తమ కులానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 15 నుంచి 20వ తేదీ వరకు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల రెవెన్యూ అధికారుల ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రాల సమర్పించుట కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏకు మార్చాలని, ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని, చెరువులు గుంటలపై ముదిరాజు బెస్త లకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలని, మత్స్యకారుల అభివృద్ధికి 75% సబ్సిడీతో వివిధ పథకాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు అబ్రబోయిన రాజేందర్, సీతారాం మధు, బంగారు రాజు, కొండ ఆంజనేయులు, బట్టు శంకర్, పున్న రాములు, అబ్రబోయిన చిన్న రాజయ్య , బంధం శ్రీనివాస్, మాదూరి సురేష్, నగరపు రాజు, స్వామి, అబ్రబోయిన రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఉనికి కోసమే అసత్య ఆరోపణలు

**- చిల్లర రాజకీయాలు చేస్తే గుణపాఠం తప్పదు**
**- సీపీఎం నాయకులకు కాంగ్రెస్ నేతల హెచ్చరిక**

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 13: రాజకీయ ఉనికి కోసమే అసత్య ఆరోపణలు చేస్తున్నారని, చిల్లర రాజకీయాలు చేస్తే తగిన గుణపాఠం తప్పదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. శనివారం కొమ్మూరి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. జనగామ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తమ ప్రియతమ నాయకుడు డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పై కొంత మంది పార్టీల నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి దగ్గర డబ్బులు తీసుకొని చిల్లర రాజకీయాలు చేస్తున్న అముదాల మల్లారెడ్డి వైఖరి మార్చుకోవాలని, కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు వారి దగ్గరికి ఒక్క భాదితుడైనా వచ్చిండా మీ దగ్గర ఆధారాలు ఉంటే నిరూపించండని సవాల్ విసిరారు. గత పదేళ్లుగా ప్రజాసమస్యల మీద మత్తడి భూమి ఆక్రమమణకు వ్యతిరేకంగా కొమ్మూరితో కలిసి పోరాటాలు చేసినపుడు మీకివన్ని కనపడలేదా అని ప్రశ్నించారు. చందాల దందాలు చేసి బినామీల పేర్ల మీద ఆస్తులు కూడబెట్టుకున్న సీపీఎం నాయకులకు విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఖబడ్దార్ సిపిఎం నాయకుల్లారా, ఉనికిలో లేని పార్టీల నాయకులతో కలిసి చిల్లర రాజకీయాలు చేస్తే



త్వరలోనే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. జనగామ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతూ కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులు తెస్తున్న కొమ్మూరిని చూసి ఓర్వలేక ఎక్కడ ప్రజల్లో తమ ఉనికిని కోల్పోతామనే భయంతో చేస్తున్న తప్పుడు ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవలన్నారు. ఈ సమావేశంలో ఐనాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, సనాది భాస్కర్, శ్రీనాథ్ రెడ్డి, ఎండీ జహురుద్దీన్, తాటికొండ సదానందం, మామిడాల నాగరాజు, రాయకం ప్రభాకర్, బండి శ్రీనివాస్, మేడిచెల్మి రాకేష్, రేకులపల్లి సాయికుమార్, ఎండీ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా మిత్రులపై దాడిని తీవ్రంగా ఖండించిన నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ సీనియర్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్..



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిది 13: హైదరాబాద్ లో జర్నలిస్టులపై జరిగిన దాడిని నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ అధిష్టానం తీవ్రంగా ఖండించింది. ఉస్మానియా యూనివర్సిటీలో డిస్సీ అభ్యర్దులు చేస్తున్న ఆందోళను విధినిర్వహణలో భాగంగా కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై పోలీసులు దాడి చేయడం చాలా బాధాకరం. దేశానికి నాలుగో స్థంభమైన మీడియా వీలేకరులపై దాడి చేయడం సిగ్గుచేటు. ఈ దాడిని నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ సీనియర్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ తీవ్రంగా ఖండిస్తున్నామని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు నేపథ్యంలో నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ డాక్టర్. సి. హెచ్. విజయ్ మోహన్ రావు మాట్లాడుతూ, ఇటువంటి భౌతిక దాడులు మానవ హక్కుల ఉల్లంఘన మరియు మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న దానిక్రిందికే వస్తాయి. కాబట్టి వెంటనే సంబందిత పోలీసు ఉన్నతదికారులు చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేస్తూ, పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు అనంతరం నేషనల్ మానేజింగ్ డైరెక్టర్ డాక్టర్

# ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ ఓటు హక్కు వినియోగించుకోవాలి



తెలంగాణ కెరటం, జూలై 13, మందమర్రి: మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హడాక్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ నెల 14వ తారిఖ్ ఆదివారం రోజు జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్క ఆటో యూనియన్ సభ్యుడు స్వచ్ఛందంగా ఓటు వేసి యూనియన్ బలోపేతనికి సహకరించాలని, తమ ఓటు ఐడి కార్డుతో వచ్చి చూపించి ఓటు వినియోగించుకోవాలని ఎవరు కూడా మద్యం సేవించి రాకూడదని, మద్యం సేవించి వచ్చినచో వారిపై కఠిన చర్యలు ఉంటాయని హడాక్ కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమం లో నేరెళ్ల వెంకటేష్, భోల్లం రమేష్, సముద్రాల శ్రీనివాస్, చొప్పరి లక్ష్మణ్, సూర శ్రీనివాస్, నందిపాట రవి, రెడ్డి సతీష్, మాదాసు లింగమూర్తి, భూకాల సంతోష్, పంభాల శ్రీనివాస్, బోట్ల స్వామీ తదితరులు పాల్గొన్నారు.

# మద్దునూరు గ్రామంలో మండల అధ్యక్షులు వేముల సుభాష్ పరామర్శ



తెలంగాణ కెరటం జులై 13 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది: జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలైన పులి మంజుల తల్లి మృతి చెందినాది అని తెలుసుకున్న మండల కాంగ్రెష్ పార్టి అద్యక్షులు వేముల సుబాష్ మంజులను ఆమే కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుబూతి తెలిపి మృతురాలి కుటుంబానికి 5000? రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఆయన వెంట గ్రామ సర్పంచ్ బత్తుల తిరుపతి యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జల రాజు గజ్జల సతీష్ గజ్జల విజయ్, హమాత్ ఖాన్, శంషాద్దిన్,కుంట మహేష్ గాజుల రవి పులిరోహన్ ఇట్ట లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కంగ్టి ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ . విజయ్ కుమార్

తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కంగ్టి ఎస్ఐగా ఎస్. విజయ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న ఎన్. విశ్వజన్ టు టౌన్ సంగారెడ్డికి బదిలీ కాగా సంగారెడ్డి విధులు నిర్వహిస్తున్న ఎస్.విజయ్ కుమార్ బదిలీపై వచ్చారు ఈ మేరకు సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు

మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.అసాంఘిక కార్యక్రమాలు.జూదం.అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసులు సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు

# సిజనల్ వ్యాదుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**- వెల్గటూర్ అంబారిపేట్ పిహెచ్ సి పరిదిలో రెండు డెంగ్యూ కేసులు నమ్మెదు**







తెలంగాణ కెరటం జులై 13 దర్మపురి నియ్జెజక వర్గ ప్రతినిది: సిజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమాత్తంతో మెలగాలని డిప్యూటి డిఎంహెచ్ ఓ డాక్టర్ నీలరపు శ్రీనువాస్ ఎంపిఓ జక్కుల శ్రీనువాస్ లు పేర్కోన్నారు శుక్రవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ అంబారిపేట్ ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రం పరిదిలోని పాతగూడూర్ ఎండపల్లి గ్రామాలలో రెండు డెంగ్యూ కేసులు నమ్మెదు ఐనట్ల స్తానిక వెల్గటూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావన్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తేది 10 జులై నా డెంగ్యూ కారక అనుమానిత కేసుల గురించి బ్లెడ్ శాంపిల్ ను జిల్లా డయాగ్నస్టిక్ సెంటర్ కు పంపగా రెండు డెంగ్యూ పాజిటీవ్ కేసులు నమ్మెదు ఐనట్లు అది ఒకటి వెల్గటూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రం పరిదిలోని పాతగూడూర్ గ్రామంలో అలాగె అంబారిపేట్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని ఎండపల్లి గ్రామంలో ఒక కేసు నమ్మెదు జరిగినట్లు తెలిపారు దీనితో వెంటనె డిఎన్ఎంహెచ్ ఓ నీలరపు శ్రీనువాస్ స్తానిక వెల్గటూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావన్ లా అద్వర్యంలోని వైద్య బృందం రాపిడ్ య్యాక్షన్ టీమ్ తో తక్షణ చర్యలు చేపట్టినారు పాతగూడురు ఎండపల్లి గ్రామంలో ర్యాపిడ్ య్యాక్షన్ టీమి తో పైఇథనాల్ స్ప్రే చేయించారు ప్రక్కన ఉన్నఇండ్లలో పైఇథనాల్ స్ప్రే చేయించారు అలాగె ఎండపల్లి గ్రామంలో 4 అనుమానిత జ్వర కేసుల బ్లెడ్ శాంపిల్లను పాతగూడూర్ లో 5 అనుమానిత కేసుల బ్లెడ్ శ్యాంపిల్స్ ను పరీక్షలకు తరలించారు ఈ సందర్బంగా డిప్యూటి డిఎంహెచ్ఓ శ్రీనువాస్ ఎంపిఓ జక్కుల శ్రీనువాస్ మాట్లాడుతు డ్రై డేను పాటించి ఇంటి ఆవర్ణంలో పరిశరప్రదేశాలను శుభ్రంగా ఉండేలా చూడాలని నీరు నిల్వలేకుండ చూడాలని తెలిపారు నీరు నిల్వతో తోకపురుగులు చేరి లార్వ ప్యూపస్టేజ్ దోమలు తయారు అవుతాయని తెలిపారు ఎప్పటికప్పుడు పరిశరప్రదేశాలను శుబ్రంగా ఉండేలా చూడాని ఇదెవిదంగా జ్వరం లేకున్న ఒల్లు నొప్పులుగా ఉన్న సమీప ప్రాథమిక అరోగ్య కేంద్రంలో కి వెల్లి టెస్టులు చేసుకోవాలని పేర్కోన్నారు ఈ కార్యక్రమంలో మలేరియ హెల్థ్అసిస్టెంట్ సత్యనారాయణ ప్రసన్నకుమార్ శ్రీనువాస్ రమణవల్లి స్ప్ర సిబ్బంది వైద్యబృదం తదితరులు పాల్గోన్నారు

# అవినీతి నీ ఎత్తి చూపిన భారతీయుడు 2



**- బొమ్మరగోని కిరణ్ ఫిషర్ అడ్వకేట్**
**సెల్: 7989381219**

మొన్న విడుదల అయినా భారతీయుడు 2 చూసినా తరువాత ప్రస్తుతం ఉన్న సమాజానికి చాలా అవసరం అనిపించింది, సమాజ అభివృద్ధికి సమాజ మార్పుకు, వ్యవస్థ ను మార్చే ప్రయత్నంగా సినిమాల ప్రభావం చాలా ఉంటుంది, అయితే శంకర్ దర్శకత్వం లో రూపొందిన ఈ చిత్రం 1996 లో వచ్చిన భారతీయుడు సినిమా కి సెక్వెల్ గా తీశారు, కథ మొదటి భాగం సాఫీగానే నడుస్తూ వెళ్ళింది, మొత్తం సినిమా భారత దేశంలో ఉన్న సమస్యలు, దోపిడీ, ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న చిన్న చిన్న అవినీతి నీ సైతం ఎలా జరుగుతుందో చాలా బాగా చెప్పడం జరిగింది, దేశాన్ని దోచుకుంటున్న బడా పారిశ్రామిక వేత్తలు, దేశం లో అన్ని వ్యవస్థ లు ప్రజలు అధికారులు ఎలా అవినీతి తో ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించే విధానం కూడా మనకి శంకర్ దర్శకత్వం చూపించడం, జరిగింది. నేటి సమాజం ఈచిత్రాన్ని ఆదర్శంగా తీసుకుంటుందా? అనేది ప్రశ్న! గతంలో రెండున్నర దశాబ్దాల క్రితమే వచ్చిన మూవీ భారతీయుడు, సినిమా ప్రభావం ఏ మాత్రం పనిచేయలేదు అని మనం చెప్పుకోవచ్చు, ఇంత అక్షర్యతా కూడా ఆ రోజుల్లో లేదు అని అనడం లో అతిశయోక్తి కాదు.

పెరుగుతున్న అవినీతి: అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనది, అయితే అవినీతి లో మనం చాలా ముందు ఉంటాం, దేశంలో అన్ని వ్యవస్థ లో అవినీతి కూరుకుపోయింది, పైసా లేనిది పని కానీ పరిస్థితులు నేలా కొన్నాయి, ప్రజలు అవినీతి పెంచి పోషించే పాత్ర ఎక్కువగా ఉంది, రాజకియ నాయకులు ఓటు కొనే దగ్గర నుండి, ఓటు అమ్ముకునే ఓటరు కూడా అవినీతి పెంచే అద్యుడే అనవచ్చు, మన దేశంలో అంతా అవినీతి తో నకిలీ పెరిగిపోతుంది, ప్రభుత్వం యంత్రాంగం లో పని చేసే అధికారుల లో ప్యూన్ దగ్గర నుండి పై స్థాయి అధికారి వరకు మధ్యలో ఎంతో అవినీతి జరుగుతుంది, గతంలో దేశంలో అవినీతి ఆరోపణలు మీద ఎంతో మంది అరెస్టు అవ్వడం, జైలుకు వెళ్ళడం మనం చూస్తూనే ఉంటాం, అయిన కూడా అవినీతి కి అడ్డుకట్ట వేయాలేని పరిస్థితి అయిపోయింది, ఎందుకంటే అవినీతిని ప్రోత్సహించేదే ప్రజలు కాబట్టి, ఒక అధికారి లంచం అడిగితే నేరుగా వెళ్లి అవినీతి అధికారులకు చెప్ప కూడా ప్రజలే డబ్బులు ఇవ్వడం జరుగుతుంది నేటి సమాజం లో, మరి అవినీతి నిర్మూలనకు ప్రజలే దానిని పెంచి పోషిస్తున్నారు అని భావించవచ్చు.

**ధనం పోగు:** దేశంలో ఉన్న ఒక దరిద్రం ఎంటి అంటే అక్రమ సంపాదన ధనం పోగు చేసుకోవడం, అధికారులు, రాజకియ నాయకులు, కార్యకర్తలు, చిన్న చిన్న ఆఫీసుల్లో పనిచేసే అధికారులు సైతం డబ్బును పోగు చేయడం చూస్తాం, దేశం ఒక అభద్రతా భావం పెరిగిపోతూ ఉన్న తరుణం ఇది, సంపాదన అంతా పిల్లలకు వాళ్ళ వాళ్ళ పిల్లలకు అని పోగు చేసుకోవడం మనం చూస్తూ ఉంటాం అవినీతి కి ఇది కూడా ఒక కారణం అని చెప్పవచ్చు. సమాజం మరాలి: సమాజం మారాలి అంటే ప్రతి ఒక్కరూ అవినీతి లంచం అనే రుగ్మత లను తొలగించాలి, లంచం అనే ఇచ్చే విష సంస్కృతి కి అంతం పలకాలి, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు, ఆఫీసర్ల ఆగడాలను క్రింది స్థాయి వాళ్ళు అవినీతి అధికారులకు పట్టించాలి, అభివృద్ధి చెందుతున్న దేశాలలో మన దేశం కూడా ఒకటి, ఇప్పుడు ఇప్పుడే ఎదుగుతున్న క్రమంలో ఇలాంటి రుగ్మతల్ని పోషిస్తున్న ప్రజలు, కూడా భాగస్వామ్యం కావాలి, ఒక సినిమా ద్వారా నో ఏదో ఉపన్యాసం ద్వారానో కాదు ప్రతి ఒక్కరూ తమకు తాము నిర్ణయం తీసుకొని అవినీతి కి అడ్డుకట్ట వేసి దేశ సంపద ను అభివృద్ధి కి ఖర్చు పెట్టే విధంగా చేయాలి, నకిలీ కరెన్సీ నకిలీ అఫీసర్లకు చెక్ పెట్టే విధంగా చేయాలి, కాబట్టి ఇందులో ప్రతి ఒక్క పౌరిడి పాత్ర ఉంది అని భావించాలి జై హింద్.

## సాయి నగర్ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం అసం పూర్తిగా వదిలివేయడంతో మురుగునీరుతో దుర్గంధం వెదజల్లుతోంది.

- మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలని కోరుతున్న కాలనీవాసులు.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 13): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీ రెండో వార్డులో నడిరోడ్డుపై ఏరులై పారుతున్న మురిగే నీరు గత ఐదు సంవత్సరాల నుండి ఈ సమస్యను పరిష్కరించని మున్సిపాలిటీ సిబ్బంది పట్టణంలోని సాయి నగర్ కాలనీలో ఐదు సంవత్సరాల క్రితం నిర్మించిన మురికి కాలువను పై కాలనీలో నుంచి సుమారు కిలోమీటర్ వరకు మురికి కాలువను నిర్మించి సాయిరాం థియేటర్ ముందర ఉ న్నటువంటి రైస్ మిల్లు వెనకవైపులా కాలనీలో వద్ద నిలిపివేశారు. ఇళ్ల మధ్యన అసంపూర్తిగా ఉన్న మురుగు కాలువ వదిలేయడంతో వర్షాలు పడ్డప్పుడు పైనుంచి వచ్చే నీరు మొత్తం ఇళ్ల మధ్యలో వచ్చే చెరువుల తలపిస్తుందని, ఈ విషయముపై కాలనీవాసులు అనేక మార్లు మున్సిపాలిటీ అధికారులకు విన్నవించిన పట్టి పట్టనంటూ ఉ ంటున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమయంలో గురువు కాలువ బెడద దుర్గంధం వెదజల్లుతూ దోమల బెరద ఎక్కువ విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని కావున పై అధికారులు ఈ విషయాన్ని గమనించి ఈ మురికి కాలువను పూర్తిగా నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు. మురుగు కాలువ నిర్మాణము చేయని ఎడల జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తు హెచ్చరిస్తున్నారు.

# ప్రజల సేవ కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం

- ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా కలవవచ్చు.
- అక్రమాలకు పాల్పడే వారు మానుకోవాలి.





తెలంగాణ కెరటం,ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 13: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నూతన ఎస్.పి గా వచ్చిన ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.ని జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ మహేందర్ పుష్ప గుచ్చం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వందనం స్వీకరించి జిల్లా ఎస్.పి గా బాధ్యతలు స్వీకరించడమైనది. 2016 ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన ఉదయ్ కుమార్ రెడ్డి, ఇంతకు ముందు హైదరబాద్ సిటి సౌత్ వెస్ట్ జోన్ ఎస్.పి గా పని చేసి ప్రస్తుతము మెదక్ జిల్లా ఎస్పి గా పదవి భాద్యతలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉ దయ్ కుమార్ రెడ్డి , మాట్లాడుతూ తాను ప్రజల సేవ కోసం తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చనని అన్నారు. అలాగే జిల్లాలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే మానుకోవాలని లేదంటే అట్టి వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు ఉంటాయని ప్రజా శాంతికి ఎవరైనా భంగం కలిగించాలని చూస్తే ఉరుకునేది లేదని శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక చర్యలు చేపడతాం. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లను సందర్శిస్తా. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటా. నేరాలు కట్టడి చేసేందుకు నిఘా సారిస్తాం. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు. చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. మహిళల పై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం వారి కోసం షీ టీమ్ ద్వారా మహిళలు,యువతుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడతాం, నేరాల అదుపనకు రాత్రి వేళల్లో పెట్రోలింగ్,గస్తీ ముమ్మరం చేస్తాం. విజిబుల్ పోలీసింగ్ విధానాన్ని మరింత పటిష్టం చేస్తాం.సంఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందిస్తాం. రౌండ్ ది క్లాక్ పోలీసింగ్ వ్యవస్థను మరించి పటిష్టం చేస్తాం అని అన్నారు. తరచుగా నేరాలు చేసే వారు తమ పద్దతి మానుకుని సమాజంలో మంచిగా బతకాలని అలాగే ప్రజలు పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల అభ్యర్థనలు, ఫిర్యాదులు, సమాచారం,సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించడంలో ముందుండాలని ప్రజలందరికీ పోలీస్ వ్యవస్థ పై నమ్మకం విశ్వాసం కలిగేలా విధులు నిర్వహించాలని బాధితులతో మర్యాదపూర్వకంగా స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.జిల్లా కు వచ్చిన నూతన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిని మెదక్ సబ్ డివిజన్ డిఎస్పి డాక్టర్ రాజేష్ , తూప్రాన్ సబ్ డివిజన్ డిఎస్పి వెంకట్ రెడ్డి,సైబర్ సెల్ డిఎస్పి ఎస్ఆర్.సుభాష్ చంద్ర భోస్ ,ఏ.ఆర్ డిఎస్పి ఎస్ఆర్.రంగ నాయక్,జిల్లా సిఐలు ఆర్.ఐ లు, ఎస్.ఐ లు ఏ.ఆర్ ఎస్.ఐ లు డి.పి.ఓ సిబ్బంది కలవడం జరిగినది.

# సంగంబండ రిజర్వాయర్లో మత్స్య కార్మిక సొసైటీ లో భారీ కుంభకోణం

- పేరుకే సొసైటీ. లక్షలాది రూపాయల రాజకీయ నాయకుల జేబులోకి??
- సభ్యులు 500 పైచిలుకు.
- మరి ముట్టింది ఎవరికి.





తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో భారీ కుంభకోణం వెలుగుచూస్తుంది. స్థానిక మత్స్య కార్మిక సొసైటీలో ఉన్న కొందరు సమాచారం ఈ విధంగా ఉంది. మక్తల్ మండల పరిధిలోని సంగం బండ రిజర్వాయర్ లో ముదిరాజ్ కుల సభ్యులకు మత్స్య కార్మిక సొసైటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సొసైటీలో దాదాపు 500 మంది పైచిలుకు సభ్యత్వాన్ని పొంది ఉన్నారు, కానీ ప్రతి సంవత్సరం ఓ బడా లీడర్ సహాయ సహకారాలతో సొసైటీని ప్రైవేట్ వ్యక్తులకు కాంట్రాక్టు పద్ధతిలో అప్పజెప్పి కొందరు లబ్ధి పొందుతూ అప్పటి ప్రజాప్రతినిధి సహకారంతో లక్షల రూపాయల కుంభకోణం జరిగిందని సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు. సంఘంలో సభ్యత్వం ఉండి కూడా తాము అడగడానికి పోతే దాడులకు పూనుకుంటున్నారని ఎవరు మాట్లాడితే వారిపై ప్రత్యక్షంగా పరోక్షంగా కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. మరి ముఖ్యంగా సంఘం బండా రిజర్వాయర్ కింద నేడుగంమ్. ఉజ్జల్లి. సోమేశ్వర బండ. మల్లెపల్లి. మాద్వార్. గ్రామాలకు గతంలో ఒక గ్రామానికి 30 వేల రూపాయల చొప్పున ఇచ్చేవారని కోయిలకొండ కు చెందిన శేఖర్ కు లక్షలాది రూపాయలకు వారు పట్టిచ్చేవారని దాని ద్వారా అక్రమంగా సంపాదించుకునే వారిని సొసైటీ సభ్యులు తెలిపారు.

కొందరు ఒత్తిడి చేసి గ్రూపులుగా ఏర్పడడంతో ఇప్పుడు అదే కోయిలకొండకు చెందిన శేఖర్కు 16 లక్షలకు పైచిలుకు రూపాయలు మాట్లాడుకొని కొన్ని గ్రామాలకు లక్ష రూపాయలు చొప్పున ఐదు గ్రామాలకు ఇచ్చినట్లు సమాచారం ఆ డబ్బులు కూడా సొసైటీ సభ్యులలో ఎవరికో ఒకరికి ఇచ్చి అక్కడే మొత్తం ఈ తథాంగం పూర్తయిన తర్వాత సభ్యులకు పెంచాలని విధంగా మీరు ప్రవర్తిస్తున్నట్లు తెలిసింది. మరీ ముఖ్యంగా అధికారుల ప్రత్యేక శ్రద్ధ లేకపోవడం అధికారులు మారుతూ ఉండడంతో సొసైటీలో కొందరు గ్రామానికి ముగ్గురు నలుగురు రాజకీయ పార్టీల నాయకులతో కుమ్మక్కై వారు ఆడింది ఆట పాడింది పాటగా సొసైటీ మొత్తం కంపురం కొట్టే విధంగా తయారైందని వెంటనే జిల్లా అధికారులు స్థానిక శాసనసభ్యులు శ్రీహరి స్పందించి సొసైటీని తిరిగి సభ్యులందరికీ సమాన వాటాలు అందే విధంగా చూడాలని సొసైటీ ప్రారంభం నుండి నేటి వరకు సొసైటీలో ఎంత లావాదేవీలు జరిగాయి ఎవరెవరు దానికి కారకులు ఎన్ని లక్షల రూపాయలు సొసైటీ సభ్యులకు వచ్చాయి ప్రభుత్వం నుండి వచ్చిన పథకాలు ఏంటి ఆ పథకాలలో ఎవరెవరు లబ్ధి పొందారు చేపలు సొసైటీకి ఇప్పటివరకు ఎన్ని లక్షల చేప పిల్లలు వచ్చాయి వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపించి సొసైటీని గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని వివిధ గ్రామాల సొసైటీ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఈనెల 20న మెగా కార్డియాక్ క్యాంప్.

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 13): సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రముఖ కేర్ ఆస్పత్రి వారి సౌజన్యంతో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఈనెల 20న మెగా కార్డియాక్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆస్పత్రిలో పేదలకు ఆపరేషన్లు చేసిన అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ హార్ట్, న్యూరో, ఆర్థోపెడిక్, సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని నల్లమల నియోజకవర్గం ప్రజలు వినియోగించుకోవాలని కోరారు

## లొద్ది మల్లయ్య దైవదర్శనానికి ఒకరోజు అనుమతి.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 13): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం నల్లమల అడవి ప్రాంతంలో కొండకోనల్లో వెలసిన లొద్ది మల్లయ్య పుణ్యక్షేత్రంను భక్తులు ఈనెల 17న తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు అటవీశాఖ అధికారులు ఒక్కరోజు భక్తులకు అనుమతి ఇవ్వాలని కోరుతూ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఐఎఫ్ఎస్ అధికారి సుశాంత్ వినతిపత్రం సమర్పించారు. స్పందించిన అధికారి ఈ నెల 17న లొద్ది మల్లయ్య క్షేత్రానికి భక్తుల అనుమతి ఇవ్వడంతో అటవీశాఖ అధికారులకు బజరంగదళ్ డివిజన్ అధ్యక్షులు శివచంద్ర సభ్యులు శివాజీ నరేష్ చందులాల్ చౌహన్, అమర్, రాము,భరతులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 13: కామారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ జిపిఎన్ రోడ్ నిర్వహించిన ఆటో యూనియన్ మీటింగ్ లో మాట్లాడిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ, మద్యం తాగి ఎవరు కూడా ఆటో నడపొద్దు లైసెన్స్ ప్రతి ఒక్కరికి ఉండాలి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా చూసుకోవాలని చైర్పర్సన్ ఆదేశించారు, ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, పండ్ల రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు గొడుగుల శీను, ఆటో యూనియన్ అధ్యక్షుడు లడ్డు పాల్గొన్నారు

# ముగిసిన మెగా సర్జికల్ క్యాంప్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 14): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా సర్జికల్ క్యాంపు శనివారంతో ముగిసింది. అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రజలు రిజిస్టర్లో నమోదు చేసుకున్న వారందరికీ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు.

.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ చివరి రోజు విజయవంతంగా సర్జికల్ క్యాంపు ముగిసిందని, సర్జికల్ క్యాంపుకు సహకరించిన వైద్యులు, వైద్య అధికారులు, సిబ్బందికి, ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈనెల 20వ తేదీన పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా కార్డియాక్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఈ క్యాంపును నియోజకవర్గ ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## స్థానిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన మెదక్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ బీరయ్య

- గురుకుల పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారి బీరయ్య.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 13: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎలుకలు,కుక్కలు స్వైర విహారం చేసి సుమారు 20 కరిచిన ఎలుకలు మంది విద్యార్థులను ఎలుకలు కరవడం జరుగుతుందని దీంతో స్పందించిన అధికారితోపాటు విద్యార్థిని తల్లిదండ్రులు సుమారు 600 మంది తరలివచ్చి పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేస్తూ విద్యార్థినిల తల్లిదండ్రులు వచ్చారు.మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని స్థానిక సంక్షేమ గురుకుల పాఠశాలను మెదక్ జిల్లా కోఆర్డినేటర్ బీరయ్య వచ్చి పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల కళాశాల,పాఠశాల చుట్టు తిరిగి ముళ్లపొదలు, సెప్టిక్ ట్యాంక్, వచ్చే పైపులు అసంతృప్తి వ్యక్తం చేశారు.దీంతో పైపులైన్లు చెత్త పరిసరాలు వెంటనే బాగు చేయాలనిపిల్లల తల్లిదండ్రులు అధికారులను ఆదేశించారు.వెంటనే స్పందించిన అధికారి మూడు రోజుల్లోగా హాస్టల్ కళాశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. పాఠశాల, కళాశాల విజిట్ కోసం రావడం జరిగిందన్నారు. వెంటనే పరిసరాలు శుభ్రం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై వెంటనే కాంట్రాక్టర్, ఇద్దరు అటెండర్ లను బదిలీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారిని డిమాండ్ చేశారు. ఈ విషయంలో చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.హాస్టల్ విద్యార్థులతో వంట గదిలో చపాతి చేయించడం గిన్నెలు కడిగించడం, కోడిగుడ్ల పుచ్చులు తీయడం, బియ్యంలో సన్న ఇసుక రావడం జరుగుతుందని దీంతో విద్యార్థులు భోజనం చేయలేకపోతున్నారని ఆరోపించారు.

రీజినల్ కోఆర్డినేటర్ బీరయ్యతో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పాఠశాలలోఎన్నో సీసీ కెమెరాలు ఉన్నాయని చెప్పడం మాత్రమే కానీ అక్కడ ఒక్క కెమెరా అక్కడ ఒక కెమెరా కూడా లేదని తల్లిదండ్రులు ఆరోపించారు. హాస్టల్లో చెప్పరాని సమస్యలు ఉన్నాయని వారు ఆరోపించారు.వెంటనే సమస్యలు పరిష్కరిస్తారని అధికారి చెప్పడంతో తల్లిదండ్రులు వెళ్లిపోయారు.

# అధిక శబ్దాన్నిచ్చే మోటారు సైకిళ్ల యొక్క సైలెన్సర్లను ధ్వంసం





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 13: కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు మూడు నెలల నుండి స్పెషల్ డ్రైవ్ పెట్టి, సీజ్ చేసిన అధిక శబ్దాన్నిచ్చే మోటారు సైకిళ్ల యొక్క సైలెన్సర్లను (60) నిజాంసాగర్ ఎక్స్ రోడ్ వద్ద కామారెడ్డి డి.ఎస్.పి గారి ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ ద్వారా తొక్కించి, వాటిని డ్యామేజ్ చేయడం జరిగింది. అయితే ఇదివరకే కామారెడ్డి పట్టణము మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి కామారెడ్డికి వచ్చేవారికి అధిక శబ్దాన్ని ఇచ్చే సైలెన్సర్లను మోటారుసైకిల్ లకు బిగించకూడదని పలుమార్లు చెప్పినా కూడా వినకుండా, తిరిగి అదే విధంగా సైలెన్సర్లను వాడిన వారిని పట్టుకొని వారిపై మోటారు వాహనాల చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా వాహనాలను సీజ్ చేసి, అట్టి సైలెన్సర్లను స్వాధీన పరచుకోవడం జరిగింది.. మరొకసారి పట్టణ ప్రజలకు మరియు కామారెడ్డి జిల్లా ప్రజలకు ముఖ్యమైన విన్నపం ఏమనగా, మీ యొక్క మోటారు సైకిళ్లకు వాహనాల చట్టంలో రూపొందించబడిన నియమాలకు అనుగుణంగా మరియు ఆయా వాహనాలకు కొన్నప్పుడు వచ్చిన సైలెన్సర్లను అదే విధముగా ఉంచాలని, అలా లేనియెడల వారిపై వాహనాల చట్టం ప

# కాంగ్రెస్ పార్టీలో చేరాలని కార్పోరేటర్లను ఎంపిక చేసుకొని మరీ కూల్చివేతలు ?

- కాంగ్రేస్ నాయకుల కొమ్ముకాస్తున్న అధికారులు..
- ప్రజాపరిపాలన పేరుతో పేద ప్రజల ఆస్తులను కొల్లగొట్టుతున్న ముఖ్యమంత్రి బంధువులు..
- కమీషన్ల కక్కుర్తి గా పేరొందిన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని కట్టడి చేయకపోతే ఆరు నెలల్లో రేవంత్ రెడ్డి తన గొయ్యిని తానే తొవ్వుకునుడు ఖాయం?



మేడ్చల్ మల్కాజిగిరి / ఫ్రిజ్జాదిగూడ, జులై 13 (తెలంగాణ కెరటం): మేడ్చల్ జిల్లా ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ లో సర్వే నంబర్ 1 లో పేద ప్రజలకు చెందిన కూల్చివేసిన ఇండ్లను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అన్ని అనుమతులూ తీసుకున్న ఇండ్లను రెవిన్యూ యంత్రాంగం దారుణంగా కూల్చివేయడం సహించరాని విషయమన్నారు. గతంలో ఇదే రెవిన్యూ అధికారులు పర్వతాపూర్ స్థలాలను క్రమబద్ధీకరణ చేసి ఇప్పుడు కూల్చివేతలకు రావడం లో అంతర్యమేమిటని సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు. కమీషన్లకు కక్కుర్తి పడిన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ లో చేరని కార్పోరేట్లను టార్గెట్ చేసుకొని మరీ ఎంపిక చేసుకొన్న ఇళ్లను కూల్చివేసారని ఆయన మండిపడ్డారు. పర్వతాపూర్ సర్వే నంబర్ 1లో 30 ఏండ్ల కిందటే ప్లాట్లు కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకున్న వాటిని 2008లో వైఎస్ రాజశేఖర్రెడ్డి ప్రభుత్వమే క్రమబద్ధీకరణ చేసిందని సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కి చిత్తశుద్ధి ఉంటే రెవెన్యూ అధికారులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడంతోనే మున్సిపల్ పర్మిషన్ తీసుకొని లోన్లు తీసుకుని నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేసిన అధికారులను సస్పెండ్ చేయాలని సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేర పేద ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం సామూహిక దాడులకు పాల్పడుతుందనడానికి పర్వతాపూర్ కూల్చివేతలే నిదర్శనమని ఆయన అన్నారు. ఇక రేవంత్ రెడ్డి సర్కార్ మరో ఆరు నెలల్లో ముగింపు పలకడం ఖాయమన్నారు. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అవినీతి అక్రమాలకు పాల్పడిన వారికి తగిన మూల్యం చెల్లించక తప్పదని సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.

# 17 వార్డులో ప్రజలకి నీటి సమస్య తీర్చిన

– కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లం







దుబ్బాక:జూలై13,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ని 17 వార్డులో ప్రజలకు నీటి సమస్య ఉందని వార్డు కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లం దృష్టికి వార్డు ప్రజలు తీసుకెళ్లారు.వార్డులో నీటి సమస్య ను తెలుసుకున్న కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లం మున్సిపల్ నిధుల నుండి శనివారం రోజున 17 వార్డు లో బోర్ పనులకు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.అనంతరం తమ సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లం కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గన్నే భూమిరెడ్డి, పర్స కృష్ణ,వార్డు ప్రజలు కంచర్ల మన్నెమ్మ, ఉల్లెంగల సరవ్వ,కంచర్ల లక్ష్మీ, కంచర్ల మంజుల,ఉల్లెంగల అనూష,ఉల్లెంగల బాలకృష్ణ, కంచర్ల శివకుమార్, కంచర్ల సురేష్ కంచర్ల స్వామి,కారంకంటి వెంకటేష్, కారంకంటి శ్రీధర్,కంచర్ల నర్సింహులు,కంచర్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్నను కలిసిన టి యు ఎఫ్ రాష్ట్ర కమిటీ బృందం..

– రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో..




మేడ్చల్ మల్కాజిగిరి, జులై 13 (తెలంగాణ కెరటం): ఉద్యమకారుల సంక్షేమం మరియు ఉద్యమకారుల కోసం మానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుని, క్యూ న్యూస్ కార్యాలయంలో ఎం ఎల్ సి తీన్మార్ మల్లన్నని వినతి పత్రంతో కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి ఇందర్ కుమార్, టి యు ఎఫ్ ఛానల్ ప్రతినిధి భాస్కర్, ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు తాడూరి గగన్ కుమార్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి కిరణ్ కుమార్ రావు, మీడియా కన్వీనర్ దాసారం శ్రీనివాస్, రాష్ట్ర మీడియా కీర్తి శ్రీనివాస్, రంగారెడ్డి మహిళా అధ్యక్షురాలు దుగాని శ్యామల, జిల్లా అధ్యక్షుడు కొంతం యాదగిరి రెడ్డి, నరేందర్ గౌడ్, మేడ్చల్ జిల్లా కన్వీనర్ సురేందర్ రెడ్డి, 1969 ఉద్యమకారులు కొండాస్వామి, గుండు దయానంద్, జిహెచ్ఎంసి కోశాధికారి జంగా సుదర్శన్ క్రిస్టియన్, జేఏసీ అధ్యక్షుడు జచారియ, గరిక సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ సిఎంబి చర్చి నూతన కమిటీ ఎన్నిక



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 13): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఎంబి చర్చ్ నూతన కార్యవర్గాన్ని శనివారం రోజు ఆ చర్చ్ జనరల్ బాడీ మీటింగ్ లో ఎన్నికల అధికారులు జి సి టెరిటోరియల్ సమక్షంలో ఓటింగ్ ద్వారా నూతన కమిటీని అనుకున్నారు. ఈ కమిటీ ఎన్నికకు సిఎంబి సభ్యులు అందరూ హాజరయ్యారు. సిఎంబి చర్చి నూతన కమిటిగా

1. చైర్మన్ గా పి ఈ సంపత్ కుమార్,
2. వైస్ చైర్మన్ గా డీఎన్ సామ్యూల్,
3. సెక్రటరీగా. పిఎస్. విజయ్ కుమార్,
4. జాయింట్ సెక్రటరీగా ఎన్ డి దినకర్,
5. ట్రెజరర్ గా వి డబ్ల్యూ సైమన్ ఈసీ మెంబర్లుగా

1. ఈ డి విశ్వ ప్రసాద్,
2. కె.సాంసన్,
3. బి ఎన్ సంపత్ కుమార్,
4. కె సునీల్ రాజ్ లు ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా చైర్మన్ పి ఈ. సంపత్ కుమార్ మాట్లాడుతూ సిఎంబి చర్చిని ఆధ్యాత్మికంగా ముందుకు నడిపించడానికి తాను ఎల్లప్పుడు కృషి చేస్తానని అన్నారు. సంఘాన్ని ఐకమత్యంగా ఉంచుతూ, సంఘ కార్య కళాపాలన్ని సజావుగా జరపడానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరము నూతనంగా ఎన్నుకోబడిన కమిటీకి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు.

# పోతిరెడ్డిపల్లి వీరాంజనేయ స్వామి దేవాలయమునకు ఒక్క లక్ష రూపాయలు విరాళం అందజేత



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం పోతిరెడ్డిపల్లి తండాలో గల వీరాంజనేయ స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న కోటిలింగాల శివాలయం ఆలయమునకు, వెంకటేశ్వర అలయంనకు, అన్నపూర్ణ దేవి ఆలయంనకు పిట్ల%శీ% మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పడిగేల శ్రీనివాస్ ఒక్క లక్ష రూపాయల ఒక్క రూపాయిని విరాళంగా అందజేసినట్లు దేవాలయం పూజారి తేజ స్వామి తెలిపారు. శనివారం నాడు నిజామా బాద్ కు చెందిన నర్సింలు ఇంజనీరు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తేజ స్వామి తెలిపారు

## సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్..




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 13: హైదరాబాద్ లోని కళాశాలలో తెలంగాణ రాష్ట్ర లిసీఎం రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగిన తెలంగాణ లో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య పై చర్చ కార్యక్రమం అనంతరం లిహైదరాబాద్ నగరంలో జరగబోయే గ్లోబల్ (ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ) సమ్మిట్ 2024 లోగో ఆవిష్కరణ కార్యకమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్...

# ఎంపీకి సన్మానించిన నూతన సి డి సి చైర్మన్ షాదుల్




తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 13: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో కంగ్టి మండల మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు షాదుల్ నూతన సి డి సి చైర్మన్గా నియమకం అయిన సందర్భంగా శనివారం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సిడిసి చైర్మన్ షాదుల్ కుమారులు ఆసిఫ్. ఫరూక్ ఆరిఫ్. తోసిఫ్. సోపి రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు

## 11 గ్రామాలలోని హనుమాన్ దేవాలయాలకు బైకు ర్యాలీ నిర్వహించిన హనుమాన్ భక్తులు




తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధు కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని ధర్మారం గ్రామంలోని హనుమాన్ భక్తులు మండలంలోని 11 గ్రామాలలో బైకు ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ భక్తులు మొదటగా ధర్మారం గ్రామం నుండి హనుమాన్ బైకు ర్యాలీ ప్రారంభమై చిన్న కొడుపగల్, రామలింగేశ్వర గుట్ట, పిట్లం గడి హనుమాన్, తిమ్మా నగర్, కారేగాం, కంబాపూర్, గోధుమగామా, కాసులబాద్ గ్రామాల మీదుగా బైకు ర్యాలీ నిర్వహించి చివరిగా ధర్మారం గ్రామంలో వరద ప్రసాదం నిర్వహించి, మహిళలు బతుకమ్మ ఆడి హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని బైకు ర్యాలీ నిర్వహించినట్లు హనుమాన్ భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మారం పాండు పటేల్ మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

# బుగ్గారం వాసికి నక్క రాజుకు డాక్టరేట్




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,13 : జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన నక్క రాజు డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. శనివారం హైదరాబాద్ లో ఆసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి విద్య, అధ్యాత్మిక రంగాల్లో చేసిన సేవలను గుర్తించి అవార్డు అందించారు. నక్క రాజుకు ఈ అవార్డు రావడం పట్ల మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

# ఏపీ పెన్షనర్లకు బిగ్ న్యూస్



పెన్షన్ వంపిణీకి సంబంధించి ఏపీ ప్రభుత్వం ఒక ముఖ్యమైన అప్‌డేట్ విడుదల చేసినట్లు తెలిసింది. పింఛన్ లబ్ధిదారులకు ప్రభుత్వం కొత్త పాసు పుస్తకాలు ఇవ్వనుంది. ప్రతి నెలా పింఛన్ తీసుకునేటప్పుడు.. ఈ పాస్‌బుక్‌లో రాసుకుంటారు. ఒకవేళ పుస్తకం తీసుకురాకపోతే పింఛన్ డబ్బులు రావడం కష్టమవుతుంది. కాబట్టి పింఛన్ దారులు పెన్షన్ తీసుకోవడానికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా పాసు బుక్ తీసుకెళ్లాలి.

# సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్ప

– ఉపాధ్యాయుడు కాట్రావత్ రాజు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 13): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలో శనివారం ఉపాధ్యాయుడు కాట్రావత్ రాజు పదవి విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయుడు కాట్రావత్ దంపతులను పూలమాలతో శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను ఒక ఉన్నత స్థాయి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషిచేసి పదవి విరమణ పొందడం సంతోషించదగ్గ విషయమని అన్నారు పదవి విరమణ పొందిన ఉద్యోగులు సమాజసేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని, 35 సంవత్సరాల లో ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా కాట్రావత్ రాజు తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# అర్హత ఉండి గృహజ్యోతి అందని లబ్ధిదారులుప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి: కలెక్టర్ ప్రతీక్ జైన్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జులై13) గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని అర్హత ఉండి గృహజ్యోతి (200 యూనిట్ల లోపు విద్యుత్తు) పథకం అందని లబ్ధిదారులు ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.లబ్ధిదారులు ఇల్లు మారినప్పుడు, విద్యుత్తు మీటర్ యూనిక్ సర్వీస్ నంబర్ అనుసంధానంలో లోపాల వల్ల ప్రయోజనాలు పొందలేని వారు వివరాలు సవరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఏవైనా తప్పులు దొర్లినట్లు అయితే మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో వివిధ పథకాలకు ప్రజా పాలనలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, కొందరు అర్జీదారులు దరఖాస్తుల్లో తప్పులు పూరించిన యెడల లబ్ధి పొందకుండా ఉన్నారని ఆయన తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు ప్రజా పాలన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు వీలుగా తప్పులను సరి చేసేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.గృహ జ్యోతి కింద విద్యుత్ బిల్లు,గ్యాస్ సిలిండర్ కు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అందనట్లు అయితే రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు లు, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రసీదు తో పాటు ప్రజాపాల సేవా కేంద్రాల వద్దకు వెళ్లి తమ దరఖాస్తులో ఉన్న తప్పులను సరి చేసుకొని అర్హులైన అర్జీదారులు ప్రజా పాలన పథకాల ఫలితాలను పొందవచ్చునని కలెక్టర్ తెలిపారుబి.

# దుబ్బాక క్రీడాకారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ

– రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి




దుబ్బాక:జూలై13,(తెలంగాణ కెరటం): దుబ్బాక క్రీడాకారుల అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటానని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తెలిపినట్లు దుబ్బాక మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇన్డోర్ స్టేడియం లో ప్రమాణ స్వికారం సందర్బంగా దుబ్బాక మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మెన్ శివసేన రెడ్డిని కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దుబ్బాక లో వివిధ క్రీడల్లో ఎంతో మంది నైపుణ్య క్రీడాకారులు ఉన్నారని వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.

విషయం తెలిపిన వెంటనే స్పందించిన ఆయన నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు ఏళ్ల వేళలు అండగా ఉంటానని చెప్పినట్లు శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మైనార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వర్ ఖాన్,మండల యూత్ అధ్యక్షులు సంగేపు తేజ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

– కృష్ణవేణి విద్యాసంస్థల చైర్మన్ రాజు సంగని వెల్లడి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 13 : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే, ఉపాధ్యాయులు వారిని సమాజంలో ఉన్నత స్థాయి వృత్తిలో రాణించేలా, దేశానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, అందుకే ఉపాధ్యాయులను తల్లిదండ్రుల తర్వాత, భగవంతుని తర్వాత గురువుగా భావించేది ఉపాధ్యాయులేనని,కృష్ణవేణి విద్య సంస్థల చైర్మన్ రాజు సంగని అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం రోజున కృష్ణవేణి విద్య సంస్థలలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతుల శిబిరాన్నిఆయన జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతుల అనంతరం కూర్చోవేని విద్యాసంస్థల ఉపాధ్యాయులను ఉద్దేశించి కృష్ణవేణి విద్యా సంస్థల చైర్మన్ రాజు సంఘాని మాట్లాడారు. మనం కూడ తమ తల్లిదండ్రులు చిన్న వయసులో అప్పుడు చదివించడం వల్ల ఇప్పుడు ఉపాధ్యాయులుగా స్థాయికి చేరి, ఉపాధ్యాయులు అప్పటి విద్య బోధన వాళ్ళే మనం కూడా నేటి ఉపాధ్యాయులుగా ఎదగడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు బోధన చేస్తూ వివిధ రంగాలలో స్థిరపడ్డారని ఆయన సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆశతో తమతమ పిల్లలను పాఠశాలలకు పంపిస్తున్నారని, తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకూడదని, తల్లిదండ్రుల ఆశాల మేరకు మెరుగైన విద్యా బోధన చేసి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చిన్న స్థాయి నుండే విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో పాటు, మంచి విద్యాని బోధించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్య సంస్థల ఇంచార్జి డైరెక్టర్లు ఎల్. శ్రీనివాస్ రెడ్డి, గీత,అకాడమీకి డైరెక్టర్ మురళి శ్రీవాస్తావా,విజయ్ సారధి,జోనల్ మేనేజర్ సంపత్ కుమార్,పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భానుచందర్,ఆకుల లక్ష్మణ్,మెట్ పల్లి ,రుద్రంగి,బాల్కొండ కృష్ణవేణి పాఠశాలల ప్రిన్సిపాల్స్ విజయ్ కర్తన్,హరినాథ్,గీత,ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు శు భాకాంక్షలు తెలిపిన రాసూరి మల్లికార్జున్



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 13 : ఇటీవల రాష్ట్ర నూతన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమై, పదవి భాధ్యతలు స్వీకరించిన ఎన్ ప్రీతం ను, శనివారం రోజున మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టిఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్, మాంకాల ప్రవీణ్ కుమార్, ర్యాకం రాజు తదితరులు హైదరాబాద్ లోని సంక్షేమ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలలో వివక్ష చూపకుండా, సబ్సిడీలు పెండింగులో లేకుండా ప్రత్యేక చొరవ చూపి దళితుల కుటుంబాల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయాలని కోరినట్లు రాసూరి మల్లికార్జున్ తెలిపారు.

## ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలి

**– ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు రాజా గౌడ్**




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,13 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ కోరారు. శనివారం అబుదాబిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంతో ఓ టీవీ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు బదులుగా గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు గురించి క్యాబినెట్ లో చర్చించామని, విధివిధానాల రూపకల్పనకు ఆదేశించామని తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జులై 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఈ బడ్జెట్ లో రూ.500 కోట్లు కేటాయించాలని రాజా గౌడ్ కోరారు. గల్ఫ్ తదితర దేశాలలోని వలస కార్మికుల సంక్షేమం గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలని, సమగ్ర ప్రవాస భారతీయుల విధానం (ఎన్నారై పాలసీ) ప్రవేశపెట్టాలన్నారు. గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు స్పష్టమైన జీవో జారీ చేయాలని, గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లిన వారి గురించి సమగ్ర సర్వే చేయించాలని అన్నారు. రేషన్ కార్డుల నుండి, ఓటర్ లిస్ట్ నుండి గల్ఫ్ కార్మికుల పేర్లు తొలగించవద్దని, జీవిత బీమా, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ లతో కూడిన సమగ్రమైన సాంఘిక భద్రత (సోషల్ సెక్యూరిటీ) పథకం ప్రవేశ పెట్టాలని పేర్కొన్నారు. విదేశాల నుండి తిరిగి వచ్చిన వారికి సబ్సిడీతో కూడిన రుణాలు ఇచ్చి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. జైళ్లలో మగ్గుతున్న ప్రవాసులకు న్యాయ సహాయం అందించి, కేంద్ర ప్రభుత్వం ద్వారా 10 లక్షల రూపాయల విలువైన 'ప్రవాసీ భారతీయ బీమా యోజన' అనే ప్రమాద బీమా పథకంలో సహజ మరణాన్ని చేర్పించాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గల్ఫ్ యూనియన్ నాయకులు హైమదలి షేక్, మల్లెపూల సంతోష్,రవి కుమార్, వి.చౌదరి,గల్ఫ్ కార్మికులు, సామాజిక కార్యకర్తలు, గల్ఫ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దళిత యువ ఎస్సై శ్రీనివాస్ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




తెలంగాణ కెరటం బాల్కొండ, నియోజకవర్గం ప్రతినిధి జులై 13: నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండల కేంద్రంలో గల బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద మృతి చెందిన ఎస్సై శ్రీనివాస్ కు కమ్మర్ పల్లి మండల అంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల అర్పించారు. అనంతరం కమ్మర్ పల్లి మండల అంబెడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరరావు పేట మండలం ఎస్సై గా విధులు నిర్వహిస్తూన్న దళిత యువ ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ను జూన్ 30 న మహబూబాబాద్ లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం జరిగింది అని పేర్కొన్నారు..దళిత యువ ఎస్సై శ్రీనివాస్ ని మానసికంగా వేధించి, హింసించిన , ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి కారకులైన సిఐ జితేందర్ రెడ్డి,కానిస్టేబుల్ సన్యాసి నాయుడు,సుభాని, శేఖర్,శివనాగరాజ్ లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అవినీతి పై యుద్ధం చేసే నిజాయితీ గల ఒక పోలీస్ ఆఫీసర్ ను ఈ దుర్మార్గులు కక్ష్యపురితంగా ప్రాణాలు కోల్పోయేలా వేదించారు,పోలీస్ వ్యవస్థ లో ఇలాంటి ఘటనలు జరగడం చాలా దారుణం అన్నారు. ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ వెంటనే స్పందించి బాధితుడి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రిషియా ఎస్సై భార్యకు గ్రూప్ 2 ఉద్యోగం ,5 ఎకరాల భూమిని ప్రకటించి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అంబెడ్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు పాలేపు నర్సయ్య , అంబెడ్కర్ యువజన సంఘం క్రియశిలా కార్యదర్శి గుర్రం నరేష్ కార్యవర్గ సభ్యులు ,లెక్చరర్ సాయన్న, ఉప సర్పంచ్ పాలేపు చిన్న గంగారాం పత్రి రవి,బండి ఆంజనేయులు కొంటికంటి బాబు రావు నరేందర్, సన్నీ, శైలేందర్, దిలీప్ ,శ్రేయస్, కృష్ణమూర్తి, అనిల్, మెతుసెల్లా, కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ పాండురంగ స్వామి ఉత్సవాలు ప్రారంభం



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 13: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం భవనందాపూర్ గ్రామంలో శ్రీ పాండురంగ ఆశ్రమంలో 93వ ఆషాడ ఉత్సవాలు ఈనెల 16,17,18 వ తేదీలలో జరగనున్నాయి.ఈ ఉత్సవాలని ఆశ్రమ పెద్దలు గురువులు అప్పల సత్యనారాయణ శర్మ,అప్పల విఠల్ శర్మ, అప్పల రసరాజ శర్మ,మదునూరి వెంకటరామ శర్మ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి అని అన్నారు. శనివారం రోజున శ్రీ శ్రీ యతీవర భావానంద భారతి స్వామి వారి పాదుక పూజ అభిషేకం,పుష్పార్చన పూజలు చేయడం జరిగిందన్నారు.మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి 17వ తేదీ రోజున తొలిఏకాదశి పురస్కరించుకొని స్వామివారికి విశిష్ట పూజలు అఖండ భగవనామము కార్యక్రమాలు జరుగుతాయని పండితులు వెంకట రామశర్మ అన్నారు. దాదాపు 300 గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు రామనామ జపం చేయడం విశేషంగా చెప్పుకోవచ్చని ఆలయ పండితులు అన్నారు.18వ తేదీ రోజున ద్వాదశి అన్నపూజ అఖండ అన్నప్రసాద ఉతరణ కార్యక్రమం జరుగుతుందని ఆశ్రమ పూజారులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన శివసేనారెడ్డిని పుట్టి రాజు శాలువా కప్పి అభినందించారు.



తెలంగాణ కెరటం , ఉమ్మడి మెదక్ జిల్లా , ప్రధాన ప్రతినిధి జూలై 13: యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా విశేష సేవలను అందించిన తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ రావడానికి అహర్నిశలు కృషి చేసి తెలంగాణలో గత ప్రభుత్వం చేసే ఆరాచకాలు అన్నింటిని ఎదుర్కొని పోలీస్ కేసును భరిస్తూ నిత్యం ప్రజల అభివృద్ధి గురించి చేసినటువంటి శివసేనారెడ్డికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కల్పించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. ప్రత్యేకమైన కృతజ్ఞతలు, తెలియజేసిన శివసేనారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకుడు పుట్టిరాజు అభినందనలు శాల్వాతో సన్మానించడం జరిగింది.

## పోగొట్టుకున్న ఫోన్ ని బాధితునికి తిరిగి అందజేసిన బాల్కొండ ఎస్సై యాసిర్ అరాఫత్




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూలై 13 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రానికి చెందిన సలావుద్దీన్ అనే వ్యక్తి గత నెలరోజుల క్రితం, తన తొందరపాటు వల్ల తన ఫ్లస్ వన్ ఫోన్ ని గత నెల రోజుల క్రితం పోగొట్టుకోవడం జరిగిందని బాల్కొండ ఎస్సై యాసిర్ అరాఫత్ తెలిపారు. దీంతో ఫోన్ ను పోగొట్టుకున్న సలావుద్దీన్ అనే వ్యక్తిబాల్కొండ పోలీసుల కు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో ఆయన ఫిర్యాదు మేరకు, సి.ఇ.ఐ.ఆర్. పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఈరోజుపోగొట్టుకున్న సలావుద్దీన్ ఫోన్ ని తిరిగి అందజేయడం జరిగిందని బాల్కొండ ఎస్సై, యాసిర్ అరా పత్ తెలిపారు.

## ఆషాడం ఉత్సవాలకు ముస్తాబైన నల్ల పోచమ్మ దేవాలయం.

**– ప్రగతి ధర్మారంలో ఆషాడం బోనాల ఉత్సవాలు.**






తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 13: మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలోఆషాడం బోనాల ఉత్సవాలకు నల్లపోచమ్మ దేవాలయం ముస్తాబయింది.ఆషాడ మాసం పురస్కరించుకొని రెండవ ఆదివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆషాడం బోనాల ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.నల్ల పోచమ్మ దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.ఆదివారం ఉదయం నుండే ప్రత్యేక పూజలు సాయంత్రం బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## జాతీయ సేవరత్న అవార్డు అందుకున్న డాక్టర్ పేట భాస్కర్




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,13 : జాతీయ స్థాయి సామాజిక ఉద్యమ నేత, తెలంగాణ ఉద్యమకారుడు కోరుట్ల పట్టణానికి చెందిన ప్రజా సంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ జాతీయ స్ఫూర్తి సేవరత్న అవార్డును అందుకున్నారు. శనివారం హైదరాబాద్ సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో కనుల పండుగగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో అతిరథ మహారథుల చేతుల మీదుగా జాతీయ స్ఫూర్తి సేవరత్నా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల ప్రజా ఉద్యమాల జీవన ప్రయాణంలో మరుపురాని జ్ఞాపకంగా ఈ జాతీయ సేవరత్న అవార్డును గుండె అరల్లో భద్రపర్చుకుంటానని, మరింత ఉత్సాహంతో ప్రజా గొంతుకగా ఉద్యమిస్తామన్నారు. స్ఫూర్తి సర్వీసెస్ సోసైటి ఇండియా ఎన్జీవో సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ పాటు పాల్గొన్న అతిథులకు పేట భాస్కర్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టరేట్ అందుకున్న జగిత్యాల జిల్లా వాసి నక్కరాజు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,13 : బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ఆధ్యాత్మిక వేత్త, విద్యావేత్త నక్క రాజు డాక్టరేట్ అందుకున్నారు.

తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియం హైదరాబాదులో ఆసియా ఇంటర్నేషనల్ రీసర్చ్ యూనివర్సిటీ నుండి విద్య, ఆధ్యాత్మిక రంగాలలో చేసిన సేవలను గుర్తించి నక్క రాజుకు డాక్టరేట్ అందించారు. డాక్టర్ అవార్డు గ్రహీత శ్రీ గ్లోబల్ హై స్కూల్ బుగ్గారం కరస్పాండెంట్ నక్క రాజును ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి శ్రీధర్ రావు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ నక్క రాజు డాక్టరేట్ అందుకోవడం బుగ్గారం మండలానికె కాకుండా జగిత్యాల జిల్లాకే గర్వకారణమని అన్నారు. జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్, విద్యావంతులు, మేధావులు, మిత్రులు అభినందించారు.

## గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు మృతి





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా , ప్రధాన ప్రతినిధి జులై 13: కామారెడ్డి జిల్లా ఇందల్వాయి రైల్వే స్టేషన్ యార్డ్ నందు వయస్సు అందాజ (35) సంవత్సరాల నుండి (40) గలవారు ఏదో గుర్తుతెలియని కదిలే రైలు నుండి ప్రమాదవశాత్తు జారి కింద పడగా తగిలిన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయంలో ఈ విషయంలో కామారెడ్డి రైల్వే పోలీసులు క్రైమ్ నెంబర్ 482 /10-11 కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు కామారెడ్డి రైల్వే ఎస్ ఐ తౌరియా నాయక్ తెలిపారు.


## మర్కుక్ మండలంలో వివిధ వ్యాపారస్తుల కమిటీ ఏర్పాటు



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 13, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలో వివిధ వ్యాపారుల యాజమాన్యం ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.చిరు వ్యాపారుల సముదాయంలో షాప్స్ అసోసియేషన్ మండలి ఏర్పాటు చేయగా పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి మైపాల్ ని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు ఉప్పరి మైపాల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న దుకాణాల యాజమాన్యానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కొనియాడారు.అదే విధంగా తమకు ఎటువంటి ఆపద వచ్చిన సకాలంలో పరిష్కరిస్తానని తమ వంతు సహాయాన్ని కూడా చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ దుకాణాల యజమానులు,రాళ్ల బండి ఆంజనేయులు,మర్క నాగరాజు,చేబర్తి రాజు,స్టూడియో నర్సింలు,లింగని బిక్షపతి,దుబ్బాని బాలకృష్ణ,రాజు,బత్తిని ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఆర్మీ సెల్ అధ్యక్షులుగా నీల చంద్రం ఎన్నిక

**– బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి**



తెలంగాణ కెరటం,_రాయపోల్ ప్రతినిధి: జూలై 13: సిద్దిపేట జిల్లా బీజేపీ ఆర్మీ సెల్ అధ్యక్షులుగా రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం ను బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి శనివారం నియమించారు.సిద్దిపేట జిల్లా పార్టీ కార్యాలయంలో నీల చంద్రం కు జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఆర్మీ జవాన్ గా 18 ఏళ్ళు దేశం కోసం పనిచేసిన నీల చంద్రం ఇటీవల పదవీ విరమణ చేశారు.అనంతరం ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు.సైనికునిగా పనిచేస్తూనే గజ్వేల్ లో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేసి ఎంతో మంది యువకులకు శిక్షణ అందించి ఆర్మీ లో అవకాశం కల్పించారు.తనపై నమ్మకం తో జిల్లా ఆర్మీ సెల్ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు , జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విభూషన్ రెడ్డి, రాయపోల్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా గౌడ్, బీజేపీ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ఆర్మీ కుటుంబాలకు అండగా ఉంటామని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,13 : కోరుట్ల పట్టణానికి చెందిన మాజీ పట్టణ వర్ధక సంఘం అధ్యక్షుడు గజెల్లి లక్ష్మీరాజం, అంబేద్కర్ నగర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ సీనియర్ నాయకులు పొట్ట మురళిలు మృతి చెందగా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. జువ్వాడి కృష్ణారావు వెంట పట్టణ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, గుండోజి శ్రీనివాస్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు ముల్క ప్రసాద్, జక్కుల ప్రసాద్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, మగ్గిడి వెంకట నరసయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, సంఘ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, సామాన్ల వేణుగోపాల్, పసుల చిన్నయ్య, ఉయ్యాల శేఖర్, పొట్ట సురేందర్, అంబేద్కర్ సంఘ నాయకుడు తదితరులు ఉన్నారు.

## భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటిలేదు

**– రామకోటి రామరాజు సేవలు అమోఘం**

**– కృష్ణాలయ అధ్యక్షులు యెలగందుల రాంచెంద్రం**





తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 13: శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు,స్వామి శేషవస్త్రాలను శనివారం నాడు కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం బాలమణి దంపతులకు అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా రామకోటి రామరాజును కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రామచంద్రం ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు.నేడు రామకోటి రామరాజు రామ నామమే ఎక లక్ష్యంగా భావించి చేస్తున్న సేవ అమోగమన్నారు.అయన సేవకు భక్తిరత్న జాతీయ పురస్కారం రావడం ఆనందంగా ఉందన్నారు.




# ఆరోగ్యం

# మీరు తప్పక భుజించవలసిన ఏడు ప్రోబయోటిక్ ఆహార పదార్థాలు!

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మీకు ఎప్పుడైనా కడుపులో ఇబ్బంది లేదా యోనిలో ఇన్ఫెక్షన్లు కలిగినట్లయితే, అప్పుడు మీరు ఎంత అసౌకర్యంగా భావించారో,కదా!

ఒక పురాతన భారతీయ సామెత ప్రకారం,ఒక వ్యక్తి యొక్క ఉదర ఆరోగ్యం సరిగా లేనట్లయినా లేదా ప్రత్యుత్పత్తి భాగాలలో ఇన్ఫెక్షన్లు ఉన్నా అవి ఇతర అనారోగ్యములకు దారితీస్తాయి. అనేక శాస్త్రీయ సిద్ధాంతాలు, పైన చెప్పిన సామెత నిజమని తెలియజేస్తున్నాయి. జీర్ణ వ్యవస్థ యొక్క ఆరోగ్యము కాపాడుకుంటే, మీ సంపూర్ణ శరీరం ఆరోగ్యంగా ఉన్నట్లే!కనుక జీర్ణ వ్యవస్థ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యవసరం. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యకరంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంతోపాటు, మీ ప్రేగులలో నివసించే ఆరోగ్యకరమైన బాక్టీరియా ఉత్పత్తిని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవడం కూడా చాలా ముఖ్యము. అనారోగ్యకరమైన ఆహారాలు తినేటప్పుడు, ఆరోగ్యకరమైన బాక్టీరియా కాలనీలు నశించి, జీర్ణ సమస్యలకు కారణమవుతాయి. అదే రకమైన ఆరోగ్యకరమైన బాక్టీరియా, యోనిని ఆరోగ్యంగా ఉంచడానికి యోని యొక్క లైనింగ్ లో కూడా ఉంటుంది. ప్రోబయోటిక్స్, ప్రేగులు మరియు యోని యొక్క లైనింగ్ లో ఆరోగ్యకరమైన బాక్టీరియా ఉత్పత్తి చేయడానికి చాలా అవసరమని మనందరికీ తెలిసిందే!మనమందరం కేవలం పెరుగు మాత్రమే మనకు అందుబాటులో ఉన్న సహజ ప్రోబయోటిక్ ఆహారం అని అనుకుంటాం. కానీ, ప్రోబయోటిక్స్ కలిగి ఉన్న అనేక ఇతర ఆహారాలు కూడా ఉన్నాయి. 1. బంగాళాదుంపలుబంగాళాదుంపలు అక్కడ అత్యంత ప్రాచుర్యం పొందిన కూరగాయలలో ఒకటి. చాలామందికి ఇష్టమైన కూరగాయ ఇదన్న వాస్తవం మనకు తెలిసినదే ! అయితే, బంగాళాదుంపలను రోజు తినడం వలన, మరీ ముఖ్యంగా బంగాళాదుంపల వేపుడు తినడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది. పచ్చి లేదా ఉడికించిన బంగాళాదుంపలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. వండిన బంగాళాదుంపలను కొన్ని నిమిషాలు పాటు చల్లబరిచి వాటిని తినడం వలన మీ ప్రేగులలో బ్యాక్టీరియా ఉత్పత్తి మెరుగుపడుతుంది, వండి, చల్లార్చిన బంగాళదుంపలలో ప్రోబయోటిక్ రూపంలో ఉండే పిండిపదార్థం ఉంటుంది. 2. పండని అరటి పండు:మనలో ఎక్కువమంది పండిన పండ్లను తినడానికి ఇష్టపడతారు. ఎందుకంటే, అవి రసంతో కూడుకుని, మృదువుగా మరియు రుచిగా ఉంటాయి. ముఖ్యంగా,మరి అరటి పండు విషయానికి వస్తే , మనలో చాలామంది వాటిని సరిగా పండి, పసుపురంగులో ఉండాలని కోరుకుంటారు. అయితే, అధ్యయనాల ప్రకారం వెలుపలకు ఇంకా ఆకుపచ్చగా ఉన్న పండాని అరటిపండు సహజ ప్రోబయోటిక్స్ ను కలిగి ఉంటాయి. ఇవి ప్రేగులు మరియు యోనిలో ఆరోగ్యకరమైన బాక్టీరియా ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. 3. సౌర్క్రాట్సౌర్క్రాట్ అనేది ఒక రకమైన వంటకం. దీనిని చక్కగా తురిమిన క్యాబేజీని, ఊరగాయలను తయారుచేసినట్టుగా పులియబెట్టి చేస్తారు. , దీనివలన ఫర్మెంటేషన్ ప్రక్రియ జరిగి , ఆ సమయంలో, ఆరోగ్యకరమైన లాక్టిక్ ఆమ్లం ఉత్పత్తి అవుతుంది. అందువల్ల, ఈ పదార్థాన్ని తిన్నప్పుడు, దానిలోని లాక్టిక్ ఆమ్లం, ప్రేగులలో మరియు యోని కుహరంలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. కనుక సౌర్క్రాట్ కూడా ఒక అద్భుతమైన సహజ ప్రోబయోటిక్ అని చెప్పుకోవచ్చు. 4. డార్క్ చాక్లెట్పిల్లలు మరియు పెద్దలు అందరికి కూడా చాక్లెట్ అంటే విపరీతమైన ప్రేమ ఉంటుంది, నిజమా?కాదా? డార్క్ చాక్లెట్, ఒక ఆరోగ్యకరమైన చాక్లెట్. ఇది బరువు కోల్పోవడం సహా క్రుంగబాటు, ఆందోళన, మొదలైన అనేక అనారోగ్యాల చికిత్సలో తోడ్పడుతుంది. అంతేకాకుండా, డార్క్ చాక్లెట్ కూడా సహజ ప్రోబయోటిక్ గా పనిచేస్తుంది, ఇది ప్రేగుల యొక్క గోడలలోకి శోషించబడి, ఆరోగ్యకరమైన బాక్టీరియా ఉత్పత్తిని పెంచుతుంది. 5. వెల్లుల్లివెల్లుల్లి మన వంట గదులలో మసాలా తయారికి ఉపయోగపడే ఒక సహజ పదార్థం మరియు ఇది ఆహార పదార్థాలకు రుచిని జోడిస్తుంది.



అంతేకాకుండా, వెల్లుల్లిలో అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. సాధారణ జలుబు, దగ్గు, ఇన్ఫెక్షన్లు మరియు నొప్పులు తగ్గించడం, పాటుత్వాన్ని మెరుగుపరచడం వంటి పనులు చేస్తుంది. అలాగే, వెల్లుల్లి మరొక సహజ ప్రోబయోటిక్ గా నిరూపించబడింది. ఇది ప్రేగులు మరియు యోనిలో ఉండే ఆరోగ్యకరమైన బాక్టీరియా ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. వెల్లుల్లిని పచ్చిగా లేదా వండిన రూపంలో తీసుకున్నా కూడా ప్రయోజనకారిగా ఉంటుంది. 6. తాజా చీజ్మనకు చీజ్ తో తయారు చేయబడిన పిజ్జాలు, పాస్తా, మొదలైన అన్ని పదార్థాలు ఇష్టమే! అయితే, ఈ ఆహారాలలో వేసే చీజ్ అనారోగ్యకరమైనది. ఇది ప్రాసెస్ చేయబడిన ఉత్పత్తి. అలాకాకుండా, ప్రాసెస్ చేయబడని తాజా చీజ్ లో ప్రోటీన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్నందున, అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తుంది. అంతేకాక, ఈ చీజ్ కూడా ఒక అద్భుతమైన ప్రోబయోటిక్ ఆహారం. ఇది ప్రేగులలో ఆరోగ్యకరమైన బాక్టీరియా ఉత్పత్తి పెంచడానికి తోడ్పడుతుంది. 7. ఊరబెట్టిన ఆలివ్ఊరబెట్టిన ఆలివ్ లను, ఉప్పు లేదా వినెగర్ ద్రావణంలో ఆలివ్ పండ్లను ఊరబెట్టి తయారు చేస్తారు. ఈ విధంగా చేస్తే,ఆలివ్ లు దీర్ఘకాలం పాటు నిల్వ ఉంటాయి. ఈ పద్ధతి పాటించడం వలన ఆలివ్ లకు ప్రత్యేకమైన రుచి వస్తుంది. ఈ ఆలివ్ లకు ప్రేగులలో మరియు యోని లో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా ఉత్పత్తిని మెరుగుపరిచే సామర్థ్యం ఉన్నందున ,వీటిని అద్భుతమైన సహజ ప్రోబయోటిక్ గా చెప్పుకోవచ్చు.

# బరువు తగ్గడం కోసం ప్రజలు చేసే 5 ప్రధాన తప్పులు ఇవి

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): అనేకమందికి ఊబకాయం అనేది జీవితంలోనే ప్రధాన సమస్యగా ఉంటుంది. తెలిసీ, తెలియని అనేక కారణాలు ఊబకాయానికి హేతువులుగా ఉన్నాయి. మనలో అనేకులు జీవితంలో ఏదో ఒక సందర్భంలో ఈ సమస్యను ఎదుర్కొంటూనే ఉంటారు. దీన్ని కలిగి ఉండడం, భరించడం ఎంత కష్టమో, తగ్గించుకోవడం కూడా అంతే కష్టంగా ఉంటుంది. కొందరు పట్టుదలతో ప్రణాళికా బద్ధంగా వ్యవహరిస్తూ ఫలితాలను పొందగలుగుతున్నారు, కానీ కొందరు ఎన్ని ప్రయత్నాలు చేసినా సరైన ఫలితాలు పొందలేకపోగా అనారోగ్యాల బారిన పడుతున్నారు కూడా.



మరియు సమాజంలో కొందరి హేళనల కారణంగా ఆత్మన్యూనతకు గురికావడం, క్రమంగా డిప్రెషన్ వంటి సమస్యలను ఎదుర్కొనవలసిన పరిస్థితులు కూడా దాపురిస్తుంటాయి. కొన్ని త్యజించడం, కొన్నిటికి అలవాటు పడడం మూలంగా, ఒక ప్రణాళికాబద్ధమైన జీవన శైలిని అలవర్చుకోవడం ద్వారా ఈ సమస్య నుండి బయటపడవచ్చు. ప్రతి ఒక్కరికీ ఒకే ప్రణాళిక సరిపోకపోవచ్చు. క్రమంగా ఒక్కోసారి అన్ని రకాల ప్రయత్నాలను చేసినా ఫలితం రాకపోవచ్చు. కానీ ఇక్కడ తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే, మీ పట్టుదల, క్రమ శిక్షణలో కాదు తప్పు, మీరు అనుసరిస్తున్న మార్గాల్లో ఏదో తెలియని అంశం మిమ్ములను వెనక్కి లాగుతూ ఉంది.

ముఖ్యంగా క్రింద పొందుపరచబడిన 5 ప్రధాన అంశాలు కారణాలుగా ఉండే అవకాశాలు ఉన్నాయి. 1) ప్రధానంగా నిద్రలేమిమీకెవరైనా చెప్పారా ఎక్కువగా నిద్రపోవడం కారణంగా బరువు పెరుగుతారని? క్రమంగా మీరు నిద్ర తక్కువగా పోవడం వంటి చర్యలకు ఉపక్రమిస్తున్నారా?. అయితే వెంటనే ఈ అలవాటుకు స్వస్తి పలకండి. తక్కువ నిద్రను కలిగి ఉన్నారంటే, మీరు ఎక్కువ అలసటను కలిగి ఉన్నారనే అర్థం. ఈ పరిస్థితి మీకు కార్బోహైడ్రేట్స్(పిండి పదార్థాలు) మీదకు మనసు వెళ్ళేలా చేస్తుంది. క్రమంగా మీరు తీసుకునే ఆహారం, మీ బరువు తగ్గాలన్న కోరికను భగ్నం చేయవచ్చు. ఇక రెండవ కారణం, నిద్ర లేమి కారణంగా 2 ప్రధానమైన హార్మోన్లలో సమతుల్యత లోపిస్తుంది. లెప్టిన్ హార్మోన్ కడుపు నిండిన అనుభూతిని ప్రేరేపించగా, అవసరం కన్నా తక్కువ ఆహారం తీసుకోవడం జరుగుతుంది. మరియు గ్రెలిన్ హార్మోన్ ఆకలిని ప్రేరేపించేదిలా ఉంటుంది, క్రమంగా అవసరానికి మించిన ఆహారాన్ని తీసుకునేలా ఉసిగొల్పుతుంది. ఈ హార్మోన్ల అసమతుల్యం, మీ ఆహారప్రణాళికపై ప్రధానంగా ప్రభావాన్ని చూపిస్తుంది. కావున రోజులో కనీసం 6 నుండి 7 గంటల నిద్ర ఉండేలా ప్రణాళిక చేసుకోవాలి. 2) ఆరోగ్యకరమైన ఆహారాన్ని కూడా అయిష్టంగా తీసుకోవడంఈ ప్రపంచంలో సాధారణంగా బరువు తగ్గాలన్న ఆలోచన, సహచరుల మరియు సమాజంలోని హేళనల నుండే మొదలవుతుంది. ఇది నిజం. ఆత్మన్యూనతకు లోనై సత్వర ఫలితాలకోసం, సత్వర నిర్ణయాలకు పూనుకుని సరైన ప్రణాళిక లేక శరీరాన్ని, మనసును అస్తవ్యస్తం చేసుకుంటున్న అనేక మంది భాధితులు మన చుట్టూతానే ఉన్నారు. బరువును కోల్పోవాలన్న కసితో ఆహారం మీద శ్రద్ధ పెట్టకపోవడం, క్రమంగా ఆహారమంటేనే విరక్తిని ప్రదర్శించడం జరుగుతుంటుంది.

ఇష్టమైన ఆహారం కళ్ళ ముందు ఉన్నా కూడా తీసుకోడానికి సిద్ధంగా ఉండరు. ఇటువంటి అలవాట్లు మీకు ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోగా, సరైన పోషకాలు శరీరానికి అందక ప్రతికూల పరిస్థితులు కలిగే సూచనలు కూడా ఉన్నాయి. 3) మీ కేలరీలను ట్రాక్ చేస్తున్నారా అసలుమీరు బరువు తగ్గాలని ఆలోచిస్తున్నారా? అయితే మీ ఆహార ప్రణాళిక పట్ల మీకంటూ ఒక అవగాహన ఉండాలి. మీరు తీసుకునే ఆహారంలోని కాలరీల సంఖ్య ట్రాక్ చేయడంతో పాటు, వ్యాయామం, మరియు ఇతర కార్యకలాపాల ద్వారా ఖర్చుయ్యే కాలరీల సంఖ్య గురించి సరైన అంచనా ఉండాలి. లేనిచో కాలరీలు అసాధారణంగా పెరగడం లేదా తగ్గడం కారణంగా సరైన ఫలితాలను పొందలేరు. కావున మంచి ఆహార ప్రణాళిక పాటించడంతో పాటు, క్రమబద్ధమైన వ్యాయామాన్ని కూడా కలిగి ఉండాలి. వీలయితే వారానికోసారి బరువును చూసుకోవడం, కాలరీ ట్రాక్ బాండ్లను ధరించడం వంటి వాటి ద్వారా అద్భుతమైన ఫలితాలను పొందవచ్చు. కొందరు ఈ స్మార్ట్ బాండ్స్ సరిగ్గా కాలరీలను ట్రాక్ చేయదు అని అంటారు. ఈ ప్రపంచంలో ఏ డివైజ్ కూడా కాలరీలు, స్టెప్ కౌంటింగ్ విషయంలో ఖచ్చితత్వాన్ని చూపలేవు. కానీ, మన శరీరం పట్ల ఒక అవగాహన వచ్చేందుకు ఎంతగానో సహాయం చేస్తుంది. 4) మీరు అల్పాహారం దాటవేస్తున్నారాఒక తెలివైన పాత సామెత, 'రాజు/రాణి వంటి అల్పాహారం, ఒక యువరాజు/రాకుమారి వంటి భోజనం మరియు ఒక పాపర్ వంటి డిన్నర్ తీసుకోవాలి' అని. అల్పాహారం నిజానికి రోజులోని అతి ముఖ్యమైన భోజనం.

మీరు నిద్రపోతున్నప్పుడు మీరు ప్రాథమికంగా 6 నుండి 8 గంటలు మీ శరీరాన్ని ఆకలితో ఉంచవలసి వస్తుంది. కావున శరీరం తిరిగి శక్తిని పొందే క్రమంలో అల్పాహారం ఎంతగానో సహాయపడుతుంది.

అల్పాహారం తీసుకోకపోవడం మూలంగా వ్యాయామం చేయడానికి శక్తి మరియు ప్రేరణ కూడా ఉండదు. క్రమంగా ఆలోచనలు మందగించడం, లేదా పరిస్థితులకు తగ్గట్లు సరిగా స్పందించడం వంటివి చేయలేరు. మరియు మీ రక్తంలో చక్కెర స్థాయిలు కూడా తగ్గుముఖం పడుతాయి. కావున, శరీరానికి అవసరమైన పోషకాలు అందాలంటే అల్పాహారం తప్పని సరి5) మీ ఆహార ప్రణాళిక మీకు సరిపడలేదేమో చూస్కోండిబరువు తగ్గాలన్న ఆలోచన రాగానే ఇంటర్నెట్, న్యూస్ పేపర్స్, మాగజైన్స్, సన్నిహితుల సూచనలు వంటి అనేక మూలాల ద్వారా అనేక ఆహారప్రణాళికల గురించి తెలుసుకోవడం, క్రమంగా ఒకదాన్ని ఎంచుకుని అనుసరించడం వంటివి చేస్తుంటారు. కానీ ఇక్కడ ఒకే ఒక్క విషయం విస్మరిస్తుంటారు. ఆ ఆహార ప్రణాళిక మీకు సరిపోతుందా లేదా అని?ఆహార ప్రణాళిక అనేది, శరీర తత్వాలు, వాతావరణ పరిస్థితులు, స్థల మార్పిడులు, ఆహారపు అలవాట్లు, వ్యాధులు, ఆర్థిక పరిస్థితులు, మొదలైన అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకునే ఆహార ప్రణాళికను ప్రారంభించాలి.

లేనిచో ఆ ప్రణాళిక మీకు సరిపడకపోవడం, ప్రతికూల సమస్యలు రేకెత్తడం వంటివి జరిగే అవకాశాలున్నాయి. ఏ ఇద్దరు వ్యక్తులు ఒకేలా ఉండరు కాబట్టి, వారి బరువు తగ్గింపు ప్రణాళికలు కూడా ఒకేలా ఉండవు. కావున సరైన ఆహారప్రణాళిక కోసం ఒక మంచి ఆహార నిపుణున్ని సంప్రదించడం మేలు. ఇటువంటి అనేక ఆరోగ్య సంబంధ విషయాల కోసం, బోల్డ్స్కై పేజిని తరచూ సందర్శించండి.

## రాత్రి పూట త్వరగా తినేస్తే క్యాన్సర్ ముప్పు తక్కువ

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): రాత్రి పూట నిద్రకు ఉపక్రమించే డిన్నర్‌ను రాత్రి 9 గంటలలోపు ముగించాలని పరిశోధకులు చెపుతున్నారు. రాత్రి బాగా ఆలస్యంగా ఆహారం తీసుకుంటే శరీరంలో చక్కెర నిల్వలు పెరిగి క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని బార్సిలోనా ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ పరిశోధకులు వెల్లడించారు. పొద్దుపోయేవరకూ పనిచేయడం, ఆలస్యంగా తినడం ఆరోగ్యానికి హానికరమని పేర్కొంటున్నారు. రాత్రి 9 గంటలలోపు డిన్నర్ తీసుకుంటే మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్ ముప్పు 20 శాతం వరకూ తగ్గుతుందని తెలిపారు.

## కొబ్బరి బర్ఫీ తయారీ

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): కావలసినవి: కొబ్బరి తురుము: 2 కప్పులు, పాలు: 3 కప్పులు, మీగడ: అరకప్పు, కుంకుమపువ్వు: కొద్దిగా, పంచదార: 400 గ్రా., యాలకులపొడి: అరటీస్పూనుతయారుచేసే విధానం: పాన్‌లో పాలు, కొబ్బరితురుము, మీగడ, పంచదార వేసి కలుపుతూ సిమ్‌లో ఉడికించాలి. మిశ్రమం దగ్గరగా అయ్యాక యాలకుల పొడి, టీస్పూను పాలల్లో కలిపిన కుంకుమపువ్వు వేసి కలిపి దించి, నెయ్యి రాసిన ప్లేటులో వేసి, అట్లకాడతో సమంగా సర్ది, ఆరాక ముక్కలుగా కోయాలి.

## ఆలీవ్ ఆయిల్‌తో మేకప్..ప్యాకప్

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్) మేకప్ వేసుకోవడం ఈజీనే. ముఖానికి మేకప్ వేసుకున్నప్పుడు ఎంత అందంగా ఉన్నా... దాన్ని తొలగించాలంటే మాత్రం కొంచెం కష్టమైన పనే. మరి మేకప్‌ని సులువుగా తొలగించాలంటే ఈ టిప్స్‌ను ఫాలో అయితే సరిపోతుంది. మేకప్‌ని సులువుగా తొలిగించడానికి ప్రతిసారి కెమికల్స్ ఉపయోగిస్తే ముఖం మీద మచ్చలు వచ్చే అవకాశం ఉంది. అలా కాకుండా ఇంట్లో అందుబాటులో ఉండే పాలతో సులభంగా మేకప్‌ను తీసేయవచ్చు. పాలల్లో రెండు చుక్కలు అలివ్ నూనె కలిపి దాన్ని దూదితో తుడిస్తే చాలు మేకప్ చాలా ఈజీగా పోతుంది. ఇంకొన్ని చిట్కాలు... వంటసోడా, తేనె కలిసి మేకప్‌ని శుభ్రపరుచుకోవచ్చు. ఈ చిట్కా వాడటం వల్ల చర్మంపై తేమ, మృదుత్వాన్ని కోల్పోకుండా చేస్తుంది. అలాగే వాటర్ ప్రూఫ్ మేకప్ తొలిగించడం కూడా కష్టమే. దాన్ని తొలగించాలంటే చాలా టైమ్ పడుతుంది. అలాంటప్పుడు కొబ్బరినూనెలో తేనేని కలిపి ముఖానికి రాసుకొని పదినిమిషాలు ఉంచి, ఆ తర్వాత నీళ్లతో కడుక్కుంటే సరిపోతుంది.

## స్మోకింగ్, డ్రింకింగ్ మానేయాలా..?



మద్యపానం, ధూమపానంతోపాటు జంక్‌ఫుడ్ అధికంగా తినడం కూడా ఓ వ్యసనమేనని సైంటిస్టులు ఇది వరకే చెప్పారు. అయితే ఈ అలవాట్లను ఎవరూ అంత త్వరగా మానలేరు. ఎంత వద్దనుకున్నా వాటిని తీసుకుంటూనే ఉంటారు. అయితే అలాంటి వారు నిత్యం పచ్చని ప్రకృతి వాతావరణంలో కొంత సేపు గడిపితే ఆ అలవాట్ల నుంచి శాశ్వతంగా విముక్తి పొందవచ్చని సైంటిస్టులు చేపట్టిన తాజా అధ్యయనాల్లో వెల్లడైంది.

నిత్యం మద్యం సేవించేవారు, పొగ అధికంగా తాగేవారు, జంక్‌ఫుడ్ ఎక్కువగా తినేవారు ఆయా అలవాట్ల నుంచి బయటపడాలంటే.. నిత్యం పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో కొంత సేపు గడిపితే చాలని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ మేరకు.. నేచురల్ ఎన్విరాన్‌మెంట్స్ అండ్ కార్వింగ్: ది మెడియేటింగ్ రోల్ ఆఫ్ నెగెటివ్ అఫెక్ట్.. అనే ఓ అధ్యయనంలో సైంటిస్టులు వివరాలను వెల్లడించారు. పచ్చని ప్రకృతిలో నిత్యం గడపడం వల్ల చెడు అలవాట్ల వైపు ఎవరూ ఆకర్షితులు కారని, వాటివైపు చూడడం మానేస్తారని సైంటిస్టులు చెబుతున్నారు. దీని వల్ల ఆయా వ్యసనాల నుంచి సులభంగా బయట పడవచ్చని వారు అంటున్నారు. కనుక ఎవరైనా సరే.. నిత్యం కొద్ది సేపు పచ్చని ప్రకృతిలో గడిపితే చెడు అలవాట్ల బారి నుంచి తప్పించుకోవచ్చని సైంటిస్టులు సూచిస్తున్నారు.

## కార్బన్‌డైయాక్సైడ్‌ను ఆహారంగా మార్చేశారు!



కార్బన్‌డైయాక్సైడ్ పేరు చెబితేనే... విషవాయువు అన్న భావన మన మనసులో మెదలుతుంది. ఇది నిజం కూడా. అయితే ఈ విషం నుంచే శరీరానికి పుష్టినిచ్చే ప్రొటీన్లను ఉత్పత్తి చేసేందుకు సోలార్ ఫుడ్స్ అనే కంపెనీ ప్రయత్నాలు మొదలుపెట్టింది. గాల్లోంచి సేకరించే కార్బన్‌డైయాక్సైడ్ ను సోలిన్ అనే ప్రొటీన్‌గా మార్చేందుకు ఈ కంపెనీ ఓ వినూత్నమైన టెక్నాలజీని రూపొందించింది. ఆకు కూరలు, కాయగూరల వంటి మొక్కల ఆధారిత ప్రొటీన్ల కంటే సోలిన్ ప్రొటీన్ వందరెట్లు ఎక్కువ వాతావరణ అనుకూలమని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త, సోలార్ ఫుడ్స్ సీఈవో పసి వైనిక్కా తెలిపారు. సోలార్ ఫుడ్స్ అభివృద్ధి చేసిన ప్రక్రియలో మొట్టమొదటగా నీటిని హైడ్రోజన్, ఆక్సిజన్‌లుగా విడగొడతారు.

ఇందులోని హైడ్రోజన్‌కు కార్బన్‌డైయాక్సైడ్, పొటాషియం, సోడియం, కొన్ని ఇతర పోషకాలను చేరుస్తారు. ఫలితంగా తయారైన పదార్థాన్ని సూక్ష్మజీవులకు ఆహారంగా ఇచ్చినప్పుడు 50 శాతం ప్రొటీన్‌తోపాటు 25 శాతం కార్బోహైడ్రేట్లు, పదిశాతం వరకూ కొవ్వులు ఉంటాయి. వ్యవసాయంతో ఏమాత్రం సంబంధం లేకుండా ఈ ప్రొటీన్ ఉత్పత్తి కావడం గమనార్హం. అన్నీ సవ్యంగా సాగితే ఇంకో రెండేళ్లలో సోలిన్ ప్రొటీన్ అందరికీ అందుబాటులోకి వస్తుందని అంచనా. ప్రొటీన్‌షేక్ లేదా పెరుగులాంటి పానీయం రూపంలో దీన్ని అందుబాటులోకి తెస్తామని పసి వైనిక్కా తెలిపారు.

# జపాన్‌లో లాఫ్ రూల్

**టోక్యో :** రోజులో మీరు ఎంత సేపు నవ్వుతారు..? అసలు నవ్వుతారా..? ఈ ప్రశ్నలు చాలా సిల్లీగా అనిపిస్తుండొచ్చు. కానీ మనకున్న రకరకాల ఒత్తిళ్ల నుంచి పైసా ఖర్చు లేకుండా బయటపడే మార్గం నవ్వడం మాత్రమే. అందుకే లాఫింగ్ ఎక్సర్‌సైజ్‌లు చేయండి అంటూ చాలా మంది ఎక్స్‌పర్ట్స్ సలహాలు ఇస్తున్నారు. బలవంతంగా అయినా కాసేపు నవ్వు కోండి అని చెబుతున్నారు. జపాన్ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసింది. "చచ్చినట్టు నవ్వాల్సిందే" అని కొత్త రూల్ తీసుకొచ్చింది. ఆ దేశంలో ఇప్పుడదో చట్టం కూడా అయిపోయింది. పౌరులంతా రోజుకి కనీసం ఒక్కసారైనా కచ్చితంగా నవ్వి తీరాల్సిందే. అలా చేస్తే గుండెపోటు ముప్పు తగ్గిపోతుందట. అందుకే ఇలా కండీషన్ పెట్టింది. నార్త్ జపాన్‌లో యమగర్తలో ఆర్డినెన్స్ కూడా పాస్ చేసింది ప్రభుత్వం. స్థానిక యూనివర్సిటీలో నవ్వుపై పరిశోధనలు చేసి, గుండెపోటు తగ్గిస్తుందని కన్‌ఫమ్ చేసుకున్నాకే ఈ ఆర్డినెన్స్ ఇచ్చారు అధికారులు. గత వారమే ఈ నిబంధన తీసుకొచ్చారు. నిజానికి ఐదేళ్ల క్రితమే ఓ హెల్త్ జర్నల్‌లో ఇందుకు సంబంధించిన ఓ ఆర్టికల్ పబ్లిష్ అయింది. "నవ్వుతో కలిగే ప్రయోజనాలు" అనే టాపిక్‌పై లోకల్‌గా యమగట యూనివర్సిటీలో రీసెర్చ్ జరిగింది. ఇంత రీసెర్చ్ జరిగిన తరవాతే రూల్ తీసుకొచ్చారు. రోజుకోసారి నవ్వడం ద్వారా మానసికంగా, శారీరకంగా కలిగే ప్రయోజనాలేంటో ప్రజలకు అర్థం అవుతుందనే ఉద్దేశంతోనే ఈ నిబంధన తీసుకొచ్చినట్టు ప్రభుత్వం వివరణ ఇస్తోంది. అటు వర్క్ ప్లేసెస్‌లోనూ ఈ రూల్‌ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు అందాయి. పని వాతావరణం ఎప్పుడూ సంతోషంగా ఉండాలని తేల్చిచెప్పారు. అంతే కాదు. ప్రతి నెల 8వ రోజుని "డే ఆఫ్



లాఫ్టర్"గా జరుపుకోనున్నారు. అయితే..ఈ రూల్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు మంచిదే అంటుంటే మరి కొందరు ఇదేం రూల్ అని మండి పడుతున్నారు. నవ్వాలా వద్దా అన్నది వ్యక్తిగత ఇష్టమని, రాజ్యాంగం కల్పించే హక్కుని కాదని బలవంతంగా నవ్వమంటారా అని ప్రశ్నిస్తున్నారు. నవ్వడం ఎంత ముఖ్యమైనప్పటికీ కొంత మంది లోలోపలే హ్యాపీగా ఫీల్ అవుతారని, అలాంటి వాళ్లు నవ్వాలని ఒత్తిడి తీసుకురావడం సరికాదని వాదిస్తున్నారు. అంతే కాదు. ఆరోగ్య కారణాల వల్ల నవ్వలేని వాళ్లకి ఈ రూల్ నుంచి మినహాయింపు ఇవ్వాలనీ అంటున్నారు. నవ్వడం ఎంత మంచిదే అయినా ఇలా బలవంతం చేసి నవ్వించడం వల్ల ఎలాంటి ఉపయోగముండదని తేల్చి చెబుతున్నారు. అంతకు ముందు రీసెర్చ్ కోసం 17 వేల మందిపై స్టడీ చేశారు. వాళ్లందరూ ఎప్పుడెప్పుడు ఎంత సేపు నవ్వుతారో అని అడిగి తెలుసుకున్నారు. కొన్నేళ్ల పాటు వాళ్ల హెల్త్ రికార్డ్‌ని ట్రాక్ చేశారు. వారంలో కనీసం ఓసారైనా నవ్విన వాళ్లలో గుండె సంబంధిత సమస్యలు చాలా అరుదుగా కనిపించాయి. నెలకోసారి నవ్వే వాళ్లలో కొన్ని సమస్యలు కనిపించాయి. ఈ రీసెర్చ్ ఆధారంగానే ప్రభుత్వం అక్కడ నిబంధన తీసుకొచ్చింది.

## 'మోదీ ప్రభుత్వ ప్రకటనపై ఘాటుగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ



**న్యూఢిల్లీ :** దేశంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించిన జూన్ 25వ తేదీని ఇకపై సంవిధాన్ హత్య దినోత్సవంగా జరపాలని నిర్ణయించినట్లు మోదీ ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఈ ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ తనదైనశైలిలో స్పందించింది. జూన్ 4వ తేదీని 'మోదీ ముక్త దివస్'గా జరుపుకోవాలని హస్తం పార్టీ పిలుపునిచ్చింది. దేశంలో ఇటీవల సార్వత్రిక ఎన్నికల పోలింగ్ వివిధ దశల్లో జరిగింది. ఆ ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడ్డాయి. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ కేవలం 240 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. దాంతో ప్రభుత్వ ఏర్పాటుకు 293 మంది సభ్యులు కావాల్సి ఉంది. ఆ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ తన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలపై ఆధార పడాల్సి వచ్చింది. అలా మోదీ ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో జూన్ 25వ తేదీపై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేష్ పైవిధంగా స్పందించారు. అంతేకాదు.. మోదీ ప్రస్తుత పాలనలో దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందన్నారు. పదేళ్ల క్రితమే కపటత్వంతో అప్రకటిత ఎమర్జెన్సీని భారత ప్రజలపై జీవశాస్త్రేతర ప్రధానమంత్రి విధించారని ఆయన పేర్కొన్నారు. అయితే 2024, జూన్ 4వ తేదీన నిర్ణయాత్మకంగా.. వ్యక్తిగతంగా.. రాజకీయంగా.. నైతికంగా నరేంద్ర మోదీ ఓటమిపాలైయ్యారన్నారు. ఆ క్రమంలోనే జూన్ 4వ తేదీన ఇకపై మోదీ ముక్తి దివాస్ జరుపుకోవాలని జైరాం రమేష్ తన ట్విట్‌లో స్పష్టం చేశారు. అంతేకాదు.. భారత రాజ్యాంగం, అందులోని సూత్రాలు, విలువలతోపాటు రాజ్యాంగ సంస్థలపై ఓ క్రమపద్ధతిలో ఈ జీవ శాస్త్రేతర ప్రధాన మంత్రి దాడి చేస్తున్నారంటూ మోదీపై మండిపడ్డారు. మనుస్మృతి స్ఫూర్తి ప్రేరణతో రూపొందించలేదనే కారణంతో జీవశాస్త్రేతర ప్రధానమంత్రితోపాటు ఆయన పరివారం భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ఈ జీవశాస్త్రేతర ప్రధానమంత్రికి డెమోక్రసి అంటే డెమో క్రషి అని అర్థమైనట్లుగా ఉందని జైరాం రమేష్ తన ట్విట్‌లో ప్రధాని మోదీపై వ్యంగ్య బాణాన్ని సంధించారు.

## శంభు హైవేను ఎలా మూసేస్తారు.. తెరువాలంటూ హర్యానాకు సుప్రీంకోర్టు ఆదేశం




**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన హర్యానాలోని శంభు హైవేను మూసివేయడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. హైవేను ఎలా బ్లాక్ చేస్తారని ప్రశ్నించింది. శంభు సరిహద్దు హైవేను తెరువాలని, ట్రాఫిక్‌ను అనుమతించాలని హర్యానా ప్రభుత్వాన్ని ఆదేశించింది. కనీస మద్దతు ధరతోపాటు తమ డిమాండ్ల కోసం ఫిబ్రవరి 13న ఛలో ఢిల్లీకి రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. దీంతో రైతులను నిలువరించేందుకు శంభు సరిహద్దును హర్యానా ప్రభుత్వం మూసివేసింది. ఘర్షణల నేపథ్యంలో హైవేకు అడ్డుగా సిమెంట్ బారికేడ్లు, ఇనుప తీగలు ఏర్పాటు చేసింది. భారీగా పోలీసులను మోహరించింది. దీంతో రైతులు నాటి నుంచి అక్కడే మకాం వేశారు. కాగా, శంభు సరిహద్దును తెరువాలని, ఏడు రోజుల్లో ట్రాఫిక్‌ను పునరుద్ధరించాలని హర్యానా ప్రభుత్వాన్ని పంజాబ్, హర్యానా హైకోర్టు ఆదేశించింది. జూలై 10న ఈ మేరకు తీర్పు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలను రైతులు స్వాగతించారు. దేశ రాజధానికి తమ పాదయాత్రను తిరిగి ప్రారంభిస్తామని ప్రకటించారు. మరోవైపు హైకోర్టు ఆర్డర్‌ను సుప్రీంకోర్టులో హర్యానా ప్రభుత్వం అప్పీల్ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం దీనిపై విచారణ జరిపింది. 'ఒక రాష్ట్రం హైవేను ఎలా అడ్డుకుంటుంది? ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన బాధ్యత ఉంది. దానిని తెరువాలని మేం చెబుతున్నాం. కానీ వాహనాల కదలికలను నియంత్రించండి' అని జస్టిస్ ఉజ్జల్ భుయాన్ అన్నారు. హర్యానా ప్రభుత్వం తరపు న్యాయవాదికి ఈ మేరకు సూచించారు.

## జూన్ 25ను 'రాజ్యాంగ హత్యా దినం'గా ప్రకటించిన కేంద్రం



కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 25ను రాజ్యాంగ హత్యా దినంగా ప్రకటించింది. 1975 జూన్ 25న ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని ప్రకటించారు. కేంద్రమంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా కేంద్రం నిర్ణయాన్ని ప్రకటించారు. ఎమర్జెన్సీని విధించడం ద్వారా ప్రజాస్వామ్య ఆత్మను హత్య చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ సమయంలో లక్షల మందిని జైళ్లలో పెట్టారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో మీడియా గొంతు కూడా నొక్కారన్నారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల నాటి అమానవీయ హింసను భరించిన వారందరికీ ప్రతి సంవత్సరం ఆ రోజు నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. 1975 జూన్ 25న ఇందిరాగాంధీ తన నియంతృత్వ పాలనతో దేశంలో అత్యయికస్థితిని విధించి ప్రజాస్వామ్యం గొంతును నులిమేశారన్నారు. కారణం లేకుండానే లక్షలాది మందిని జైల్లో పెట్టారన్నారు. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ప్రతి సంవత్సరం రాజ్యాంగ హత్యా దినంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

# నేను సీఎం కావడం కొందరికి ఇష్టం లేదు

- మా ప్రభుత్వంలోనూ తప్పులు జరిగాయి..
- అధ్వానంగా మారిన ముడా
- అవినీతిపై దర్యాప్తు చేపట్టిన ఐఏఎస్ అధికారులు

**బెంగళూరు:** మైసూరు నగరాభివృద్ధి సంస్థ ముడా అధ్వానంగా మారిందని దారిలోకి తీసుకువస్తానని సీఎం సిద్ధరామయ్య వెల్లడించారు. శుక్రవారం మైసూరులోని నివాసం వద్ద ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఇదే సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. 'ముడా' అవినీతిపై ఇద్దరు ఐఏఎస్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారన్నారు. సమగ్ర నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామన్నారు. బీజేపీ పాలనలోనే కాకుండా తమ ప్రభుత్వంలోనూ తప్పులు జరిగాయని వాటిని సరిచేస్తానన్నారు. రాష్ట్ర బీజేపీ నేతలకు తాను రెండోసారి ముఖ్యమంత్రి కావడమే ఇష్టం లేదన్నారు. తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. చట్టపరంగా విచారణ సాగుతున్న వివాదంపైనా రోజూ పనిగట్టుకుని ఆరోపణలు చేస్తున్నారన్నారు. తన భార్య పార్వతి పేరిట ఇంటి స్థలం కేటాయించడం అక్రమమే కాదన్నారు. బీజేపీ వ్యవధిలోనే తన భార్యకు ఇంటి స్థలం మంజూరు చేశారన్నారు. స్థలం వచ్చినప్పుడు తాను ప్రతిపక్ష నేతగా ఉన్నానన్నారు. ముడా తప్పు చేసి ఆతర్వాత పరిహారంగా స్థలం ఇచ్చిందన్నారు. భూమి కోల్పోయిన మేం స్థలం పొందడం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. తమకు ఇచ్చిన స్థలం వారే వాపసు తీసుకుని వడ్డీతో కలిపి రూ.62 కోట్లు కేటాయించాలని



డిమాండ్ చేశారు. తాను రెండోసారి సీఎం కావడాన్ని జీర్ణించుకోలేని కొందరు కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు.

## ఎమర్జెన్సీపై డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు




ఎమర్జెన్సీకి నిరసనగా జూన్ 25న రాజ్యాంగ హత్యా దినంగా పాటించాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. ఎమర్జెన్సీ అనంతరం కాంగ్రెస్ పార్టీ ఈ దేశాన్ని పాలించిందని, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు ప్రధానులుగా వ్యవహరించారని గుర్తుచేశారు. ఈ దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించారని డీకే శివకుమార్ చెప్పుకొచ్చారు. కాగా, 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన రోజును ఇకపై ఏటా సంవిధాన్ హత్యా దినంగా పాటించాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా శుక్రవారం ప్రకటించారు. జూన్ 25ను సంవిధాన్ హత్యా దివస్‌గా కేంద్రం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అమిత్ షా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో లక్షలాది మందిని కటకటాల్లోకి నెట్టారని బీజేపీ ఆరోపిస్తోంది. ఎమర్జెన్సీ రోజులకు నిరసనగా సంవిధాన్ హత్యా దివస్‌ను పాటించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించి దేశంలో చీకటి అధ్యాయానికి తెరలేపారని ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ అగ్రనేతలు వీలుచిక్కినప్పుడల్లా కాంగ్రెస్‌పై విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. రాజ్యాంగాన్ని ఏమాత్రం ఖాతరు చేయని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రాజ్యాంగం పట్ల ప్రేమ ఒలకబోస్తోందని పలు సందర్భాల్లో కాషాయ నేతలు కాంగ్రెస్‌పై భగ్గుమన్నారు.

## సీఎం కేజ్రీవాల్ తాత్కాలిక బెయిల్ మంజూరు..




**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం వ్యవహారంలో మనీల్యాండరింగ్ ఆరోపణలపై అరెస్ట్ అయిన సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్ట్ శుక్రవారం మంజూరు చేసింది. మొత్తం 5 షరతులతో సుప్రీంకోర్ట్ బెయిల్ విధించింది. సీఎం కార్యాలయాన్ని సందర్శించడానికి వీల్లేదని, గవర్నర్ అనుమతి లేకుండా అధికారిక ఫైళ్లపై సంతకం చేయడానికి వీల్లేదని కోర్ట్ స్పష్టం చేసింది. బెయిల్ కోసం రూ.50,000 వ్యక్తిగత పూచికత్తు చెల్లించాలని పేర్కొంది. ఇక ఢిల్లీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, సాక్షులలో ఎవరితోనూ మాట్లాడకూడదు లేదా కేసుతో సంబంధించిన ఫైల్స్ జోలికి వెళ్లొద్దని స్పష్టం చేసింది. కాగా ఈ మధ్యంతర బెయిల్‌ను పొడిగించవచ్చు లేదా ఎక్కువ మంది సభ్యులతో కూడిన బెంచ్ రీకాల్ చేయవచ్చునని సుప్రీంకోర్ట్ పేర్కొంది. కాగా ఈడీ కేసులో బెయిల్ దొరికినప్పటికీ ఆయన జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఈ బెయిల్ లభించడానికి కొన్ని గంటల ముందే ఇదే ఎక్సైజ్ పాలసీ వ్యవహారంలో సీబీఐ కేసులో కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని కోర్ట్ పొడిగించింది. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం కనిపించడం లేదు.

## అరుదైన కేసుల్లో మాత్రమే బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వాలి



**న్యూఢిల్లీ:** బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వడాన్ని కోర్టులు తగ్గించుకోవాలని, ఎటువంటి కారణం లేకుండా మెకానికల్‌గా స్టే ఆదేశాలు ఉండరాదు అని సుప్రీంకోర్టు తెలిపింది. అయితే అత్యంత అరుదైన కేసుల్లో మాత్రమే బెయిల్ రిలీఫ్‌ను అడ్డుకోవాలని కోర్టు అభిప్రాయపడింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాషిలతో కూడిన ధర్మాసనం ఓ కేసులో ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. చాలా క్యాజువల్‌గా బెయిల్‌పై స్టే ఇచ్చి, నిందితుడి స్వేచ్ఛను అడ్డుకోరాదు అని ధర్మాసనం తెలిపింది. ఉగ్రవాదం లాంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని స్టేతో అడ్డుకోవచ్చు అని, కానీ ప్రతి కేసులో నిందితుడి స్వేచ్ఛను హరించలేమని, ఇది ప్రమాదకరంగా మారుతుందని, అప్పుడు ఆర్టికల్ 21 పరిస్థితి ఏంటని సుప్రీం బెంచ్ ప్రశ్నించింది. మనీల్యాండరింగ్ కేసులో నిందితుడిగా ఉన్న పర్విందర్ సింగ్ ఖురానా వేసిన పిటీషన్‌పై సుప్రీం ఈ తీర్పును ఇచ్చింది. పర్విందర్ కేసులో ట్రయల్ కోర్టు ఇచ్చిన బెయిల్ ఆదేశాలపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. దీంతో ఆ నిందితుడు సుప్రీంను ఆశ్రయించారు. చాలా క్యాజువల్ పద్ధతిలో బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వరాదు అని కోర్టులకు సుప్రీం ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై షాక్ వ్యక్తం చేసిన సుప్రీం.. ఒకవేళ ఆ వ్యక్తి ఉగ్రవాది కానప్పుడు, అతనికి స్టే విధించాల్సిన అవసరం ఏమి ఉందని జస్టిస్ ఓకా తెలిపారు.

## స్మృతి ఇరానీని ఎవరూ దూషించవద్దు



ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ అమేథీ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి కిశోర్ లాల్ శర్మ చేతిలో ఆమె పరాజయం చవిచూశారు. కాగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేడు ఆసక్తికర ట్వీట్ చేశారు. గెలుపోటములు జీవితంలో భాగమని పేర్కొన్నారు. స్మృతి ఇరానీ పట్ల అసహ్యకరమైన భాష ఉపయోగించడం మానుకోవాలని హితవు పలికారు. 'స్మృతి ఇరానీ కానీ, మరే నేతపై అయినా సరే, అవమానకరమైన పదజాలంతో విమర్శలు చేయవద్దని నేను ప్రతి ఒక్కరినీ కోరుతున్నా' అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ఇతరులను అవమానించడం, బాధపెట్టడం అనేది బలం కాదు... బలహీనతకు సంకేతం అని పేర్కొన్నారు. స్మృతి ఇరానీ ఎట్టకేలకు ఢిల్లీలో తాను నివాసం ఉంటున్న ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేశారు. దీనిపై కాంగ్రెస్ వర్గాల నుంచి వ్యంగ్యాస్త్రాలు, విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net